ప్రభాత
# ఉదయం
తెలుగు దినపత్రిక

**రిపోర్టర్లు కావలెను**

అత్యంత ప్రజాదరణ పొందిన ప్రభాత ఉదయం తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ వ్యాప్తంగా జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారీగా రిపోర్టర్లు కావలెను.

ప్రభాత ఉదయం తెలుగు దినపత్రిక

సంప్రదించండి
ఫోన్: 93910 89608

సంపుటి: 3 | సంచిక: 240 | పేజీలు: 4 | వెల: రూ.3/- | బుధవారం 10 డిసెంబర్ 2025 | ఎడిటర్: ఎం.దామోదర్ రెడ్డి

# గ్లోబల్ సమిట్‌లో తెలంగాణలో
# పెట్టుబడుల వెల్లువ
## రూ.5,39,495 కోట్లకు చేరిన పెట్టుబడులు



**హైదరాబాద్, డిసెంబర్ 9 (ప్రభాత ఉదయం)**

తెలంగాణ ఫ్యూచర్ సిటీలో రైజింగ్ గ్లోబల్ సమిట్ రెండో రోజు కొనసాగుతోంది. పెట్టుబడులు పెట్టేందుకు దేశ, విదేశాలకు చెందిన వివిధ కంపెనీలు ఆసక్తి చూపిస్తున్నాయి. వివిధ కంపెనీల ప్రతినిధులతో వరుస సమావేశాలతో సీఎం రేవంత్ బిజీగా ఉన్నారు. ఆయన సమక్షంలో పలు కంపెనీలు ఎంవోయూలు కుదుర్చుకుంటున్నాయి. గోద్రెజ్ జెర్సీ సంస్థ ఎగ్జిక్యూటివ్ వైస్ ఛైర్మన్ ఫిరోజ్ షా గోద్రెజ్, గ్రూప్ ప్రెసిడెంట్ రాకేశ్ స్వామి సమావేశమయ్యారు. హైదరాబాద్‌లో తమ సంస్థ విస్తరణపై ఫిరోజ్‌షా గోద్రెజ్ సీఎంతో చర్చించారు. పాలు, ఎఫ్ఎంసీజీ, రియల్ఎస్టేట్, ఆయిల్‌పామ్ విభాగాల్లో పెట్టుబడులు పెట్టేందుకు ఆ సంస్థ ఆసక్తి చూయించింది. మరోవైపు సుమధుర గ్రూప్, టీసీసీఐ తైవాన్ గ్రూప్ తెలంగాణ ప్రభుత్వంతో ఎంవోయూలు కుదుర్చుకున్నాయి. తెలంగాణలో వెయ్యి కోట్లు పెట్టుబడి పెట్టేందుకు భారత్ బయోటెక్ ఇంటర్నేషనల్ సంస్థ ముందుకొచ్చింది. సీఆర్‌డీఎంవో నిర్మాణానికి వెయ్యి కోట్ల రూపాయాలు పెట్టుబడి పెట్టనుంది. వచ్చే నాలుగేళ్లలో 200 మందికిపైగా ఉ ద్యోగాలు కల్పించనుంది. ఈ మేరకు ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకుంది. ఫుడ్ అండ్ అగ్రికల్చర్ ఆర్‌డీ సెంటర్ కోసం ఫెర్టిస్ ఇండియాతో తెలంగాణ ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకుంది. రెండు దశల్లో ఫెర్టిస్ ఇండియా 2 వేల కోట్ల పెట్టుబడి పెట్టనుంది. ఫుడ్ అండ్ బేవరేజెస్ యూనిట్-2 విస్తరణకు కేజేఎస్ ఇండియా ఒప్పందం కూడా కుదర్చుకుంది. ఫ్రీజ్- డ్రైడ్ కాఫీ ప్లాంట్ నిర్మాణానికి వింటేజ్ కాఫీ అండ్ బేవరేజెస్ ఒప్పందం కుదుర్చుంది. ఫుడ్ అండ్ ఎఫ్ఎంసీజీ తయారీ యూనిట్‌కు ఆర్‌సీపీఎల్, ఎలక్ట్రానిక్స్ కాంట్రాక్ట్ మ్యానుఫాక్చరింగ్ సేవల విస్తరణకు క్రైన్స్ టెక్నాలజీ ఒప్పందాలు కుదుర్చుకున్నాయి. 9 వేల కోట్ల రూపాయల పెట్టుబడి పెట్టేందుకు జేసీకే ఇన్‌ఫ్రా, మూడు దశల్లో 2 వేల 500 కోట్ల రూపాయల పెట్టుబడి పెట్టేందుకు ఆర్‌సీటీ ఎనర్జీ ఇండియా, 50 మెగావాట్ల క్లీన్ ఎనర్జీ డేటా సెంటర్‌కు అక్వెలోన్ నెక్సస్, హైపర్‌స్కేల్ డేటా సెంటర్ క్యాంపస్ ఏర్పాటుకు ఏజీపీ గ్రూప్ ఒప్పందం కుదుర్చుకున్నాయి.



# సీఎం రేవంత్ బిజీ..బిజీ
## పలు సంస్థలతో ఒప్పందాలు

**హైదరాబాద్, డిసెంబర్ 9 (ప్రభాత ఉదయం)**

తెలంగాణ ప్రభుత్వం ఫ్యూచర్ సిటీలో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న రైజింగ్ గ్లోబల్ సమిట్ రెండో రోజు కొనసాగుతోంది. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు దేశ, విదేశాలకు చెందిన వివిధ కంపెనీలు ఆసక్తి చూపిస్తున్నాయి. వివిధ కంపెనీల ప్రతినిధులతో వరుస సమావేశాలతో సీఎం రేవంత్‌రెడ్డి బిజీ బిజీగా ఉన్నారు. ఆయన సమక్షంలో పలు కంపెనీలు ఎంవోయూలు కుదుర్చుకుంటున్నాయి. తాజాగా సీఎం రేవంత్‌రెడ్డితో గోద్రెజ్ జెర్సీ సంస్థ ఎగ్జిక్యూటివ్ వైస్ ఛైర్మన్ ఫిరోజ్ షా గోద్రెజ్, గ్రూప్ ప్రెసిడెంట్ రాకేశ్ స్వామి సమావేశమయ్యారు. హైదరాబాద్‌లో తమ సంస్థ విస్తరణపై ఫిరోజ్‌షా గోద్రెజ్ సీఎంతో చర్చించారు. పాలు, ఎఫ్ఎంసీజీ, రియల్ఎస్టేట్, ఆయిల్‌పామ్ విభాగాల్లో పెట్టుబడులు పెట్టేందుకు ఆ సంస్థ ఆసక్తి కనబరిచింది. మరోవైపు సుమధుర గ్రూప్, టీసీసీఐ తైవాన్ గ్రూప్ తెలంగాణ ప్రభుత్వంతో ఎంవోయూలు కుదుర్చుకున్నాయి.

**భారత్ బయోటెక్ రూ.1000 కోట్ల పెట్టుబడి**

రాష్ట్రం రూ.1000 కోట్లు పెట్టుబడి పెట్టేందుకు భారత్ బయోటెక్ ఇంటర్నేషనల్ సంస్థ ముందుకొచ్చింది. కాంట్రాక్ట్ రీసెర్చ్, డెవలప్‌మెంట్ అండ్ మ్యానుఫ్యాక్చరింగ్ ఆర్గనైజేషన్ (సీఆర్‌డీఎంవో) నిర్మాణానికి రూ. వెయ్యి కోట్లు పెట్టుబడి పెట్టనుంది. వచ్చే నాలుగేళ్లలో 200 మందికిపైగా ఉద్యోగాలు కల్పించనుంది. ఈ మేరకు ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకుంది. ఫుడ్ అండ్ అగ్రికల్చర్ ఆర్‌డీ సెంటర్ కోసం ఫెర్టిస్ ఇండియాతో తెలంగాణ ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకుంది. రెండు దశల్లో ఫెర్టిస్ ఇండియా రూ.2 వేల కోట్ల పెట్టుబడి పెట్టనుంది. మరోవైపు ఫుడ్ అండ్ బేవరేజెస్ యూనిట్-2 విస్తరణకు కేజేఎస్ ఇండియా ఒప్పందం కుదుర్చుకుంది. ఫ్రీజ్- డ్రైడ్ కాఫీ ప్లాంట్ నిర్మాణానికి వింటేజ్ కాఫీ అండ్ బేవరేజెస్ ఒప్పందం కుదుర్చుంది. ఫుడ్ అండ్ ..మిగతా 2లో

# ప్రభుత్వ నిబంధనలతో పౌరులు ఇబ్బందులు పడకూడదు



**ఇండిగో సంక్షోభంపై ప్రధాని మోదీ**

న్యూఢిల్లీ, డిసెంబర్ 9 (ప్రభాత ఉదయం): ఇండిగో సంక్షోభంపై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తొలిసారి స్పందించారు. ప్రభుత్వం రూపొందించిన నియమ, నిబంధనలు పౌరులను ఇబ్బందులకు గురిచేయకుండా చూసుకోవాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పారు. ఇవాళ ఉదయం బీజేపీ నేతృత్వంలో ఎన్డీయే భాగస్వామ్య పార్టీల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఇండిగో సంక్షోభం గురించి ప్రధాని ప్రస్తావించారు. ఈ ..మిగతా 2లో

# అమిత్ షా వర్సెస్ ఖర్గే




**వందేమాతరంపై రాజ్యసభలో మాటల యుద్ధం**


**పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో వందే మాతరంపై చర్చ**

**రాజ్యసభలో అమిత్ షా, మల్లికార్జున ఖర్గే కీలక వ్యాఖ్యలు**

**న్యూఢిల్లీ, డిసెంబర్ 9 (ప్రభాత ఉదయం)**

పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో భాగంగా రాజ్యసభలో జరిగిన ప్రత్యేక చర్చలో వందే మాతరం గీతం ప్రాముఖ్యాన్ని హెూంమంత్రి అమిత్ షా ప్రత్యేకంగా వివరిస్తూ మంగళవారం కీలక వ్యాఖ్యలు చేశారు. జాతీయ గీతం 150 ఏళ్ల ప్రయాణాన్ని పురస్కరించుకుని జరిగిన చర్చపై కొన్ని పార్టీలు వ్యక్తం చేసిన అనుమానాలకు సమాధానాలిచ్చారు. అప్పట్లో వందేమాతరం పాడిన వారిని ఇందిరా గాంధీ జైలులో పెట్టారని అమిత్ షా ఆరోపించారు. వందే మాతరం ప్రభావం ఒక్క రాష్ట్రానికే ..మిగతా 2లో

# నీలాంటి కుక్కలను మస్తు మందిని చూసాను

**కవితకు బీఆర్ఎస్ ఎమ్మెల్యే ఘాటు కౌంటర్**

**హైదరాబాద్, డిసెంబర్ 9 (ప్రభాత ఉదయం)**

తెలంగాణ పాలిటిక్స్‌లో జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత వ్యవహారం చర్చనీయాశంగా మారింది. కన్న తండ్రిని, అయిన వారిని విభేదించి నాదారి నేను వెతుక్కుంటున్నాను అంటూ జనం బాట పట్టిన కవిత రాజకీయ ప్రయాణం సస్పెన్స్ గానే ముందుకు సాగుతోంది. హరీశ్ రావు, సంతోశ్ రావులపై ఆరోపణలతో ఎటాక్ మొదలు పెట్టిన కవిత ఇప్పుడు ఒక్కో బీఆర్ఎస్ ఎమ్మెల్యేను టార్గెట్ చేయడం స్టేట్ పాలిటిక్స్ లో హాట్ టాపిక్ అవుతోంది. కవిత కామెంట్స్ బీఆర్ఎస్‌ను, కేసీఆర్‌ను ఇరుకున పెట్టేలా ఉండటంతో ఇక గులాబీ నేతలు కవితపై విమర్శల డోస్ పెంచుతున్నారు. ఈ క్రమంలో తాజాగా మాజీ మంత్రి మల్లారెడ్డితో పాటు జీహెచ్ఎంసీ పరిధిలోని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను ఉద్దేశించి కవిత చేసిన రచ్చగా మారాయి. కవిత వ్యాఖ్యలపై బీఆర్ఎస్ వైపు నుంచి అంతే స్ట్రాంగ్ కౌంటర్లు రావడంతో ఇప్పుడు కవిత వర్సెస్ బీఆర్ఎస్ మధ్య ..మిగతా 2లో

## ఫ్యూచర్ సిటీలో త్వరలోనే
# యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ
## మంత్రి శ్రీధర్‌బాబు

**హైదరాబాద్, డిసెంబర్ 9 (ప్రభాత ఉదయం)**

భారీగా ఉద్యోగాలు వచ్చేలా ఫ్యూచర్ సిటీని తీర్చిదిద్దుతామని మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. నెట్ జీరో కార్బన్ సిటీగా అభివృద్ధి చేస్తామన్నారు. తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమిట్‌లో నిర్వహించిన సెషన్‌లో ఆయన మాట్లాడారు. హైదరాబాద్‌కు నాలుగో న్యూక్లియస్ (కేంద్రం)గా ఫ్యూచర్ సిటీని అభివృద్ధి చేస్తామన్నారు. " 13,500 ఎకరాల్లో గ్రీన్ సిటీగా అభివృద్ధి చేస్తాం. ఫ్యూచర్ సిటీని మెట్రో రైలుతో అనుసంధానిస్తాం. జాతీయ, అంతర్జాతీయ పెట్టుబడులకు అనుగుణంగా తీర్చిదిద్దుతాం. జోన్లవారీగా విభజించి ప్రతి జోన్‌ను విభిన్నంగా తీర్చిదిద్దుతాం. ఏఐ సిటీ, హెల్త్ సిటీ, ఎంటర్‌టైన్‌మెంట్ డిస్ట్రిక్ట్, స్పోర్ట్స్ హబ్, ఎడ్యుకేషన్ జోన్, ఎకో టూరిజం హబ్ ఉంటాయి. ఫ్యూచర్ సిటీలో వర్సిటీల ఏర్పాటుకు పలు సంస్థలు ముందుకొచ్చాయి. త్వరలోనే యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ ప్రారంభిస్తాం. జూపార్క్ ఏర్పాటుకు





వంతారాతో ఇప్పటికే ఒప్పందం జరిగింది. 400 ఎకరాల్లో డేటా సెంటర్ సిటీ నిర్మాణం జరుగుతుంది" అని శ్రీధర్‌బాబు వివరించారు.



## సోనియా గాంధీకి
# ఢిల్లీ కోర్టు నోటీసులు

**పౌరసత్వానికి ముందే ఓటర్ల జాబితాలో సోనియా పేరు చేరిందంటూ పిటిషన్**

**సోనియా గాంధీ, ఢిల్లీ పోలీసులకు నోటీసులు జారీ చేసిన ప్రత్యేక కోర్టు**

**కింది కోర్టు తీర్పును సవాల్ చేస్తూ దాఖలైన రివిజన్ పిటిషన్‌పై విచారణ**

**ఫోర్జరీ పత్రాలతో పేరు చేర్చారని పిటిషనర్ ఆరోపణ**

2

# అమిత్ షా వర్సెస్ ఖర్గే

మొదటి పేజీ తరువాయి...

పరిమితం కాదు!

వందే మాతరం భారతీయుల దేశభక్తి భావనకు ప్రతీక, జాతీయ సంస్కృతి, జాతీయ స్ఫూర్తిని ప్రతిబింబించే అమర సృజన అని అమిత్ షా తెలిపారు. ప్రత్యేక చర్చను బంగాల్ అసెంబ్లీ ఎన్నికలతో అనుసంధానం చేయడం తప్పని స్పష్టం చేశారు. బంకిం చంద్ర చట్టోపాధ్యాయ బంగాల్‌కు చెందినవారు అయినా, వందే మాతరం ప్రభావం ఒక్క రాష్ట్రానికే పరిమితం కాలేదని చెప్పారు.

మొత్తం దేశాన్ని, విదేశాల్లోని స్వాతంత్ర్య సమరయోధులను కూడా ప్రేరేపించిందని పేర్కొన్నారు. "ఈ రోజు కూడా సరిహద్దుల్లో దేశ రక్షణలో ప్రాణత్యాగం చేసే సైనికుల చివరి మాట వందే మాతరమే" అని అమిత్ షా అన్నారు. జాతీయ గీతం పట్ల గౌరవం పెంపొందేలా యువతకు, రాబోయే తరాలకు దీని చరిత్రను, భావజాలాన్ని అవగాహన చేయడం కీలకమని తెలిపారు. వందే మాతరం స్ఫూర్తి 2047 నాటికి వికసిత్ భారత్ నిర్మాణానికి మార్గదర్శకం అవుతుందని అన్నారు.

ప్రతిపక్ష విమర్శలకు సమాధానం

ఈ చర్చను బంగాల్ ఎన్నికలతో అనుసంధానిస్తున్న ప్రతిపక్షాలపై స్పందిస్తూ, "ఇలాంటి వ్యాఖ్యలు చేసే వారు తమ ఆలోచనను మరోసారి పునరాలోచించాలి. దేశభక్తిని రాజకీయ కళ్లజోడుతో చూడకూడదు" అని షా తీవ్రంగా విమర్శించారు. వందే మాతరం గీతం స్ఫూర్తి గతంలో



అందించిన శక్తి భవిష్యత్తులో కూడా భారత అభివృద్ధికి దారితీస్తుందని అన్నారు.

బ్రిటిషర్లతో కలిసి పనిచేశారు: ఖర్గే విమర్శలు

ఆ తర్వాత కాంగ్రెస్ అధ్యక్షుడు, రాజ్యసభ ప్రతిపక్ష నేత మల్లికర్జున ఖర్గే ప్రభుత్వం, ముఖ్యంగా బీజేపీపై తీవ్ర విమర్శలు గుప్పించారు. "1921లో మహాత్మా గాంధీజీ సహాయ నిరాకరణోద్యమం ప్రారంభించగా, వేలాది మంది కాంగ్రెస్ స్వాతంత్ర్య సమర వీరులు వందే మాతరం నినాదాలు చేస్తూ జైళ్లకు వెళ్లారు. కానీ అప్పటి మీ సిద్ధాంత పూర్వీకులు ఎక్కడ ఉన్నారు? వారు బ్రిటిషర్లతో కలిసి పనిచేశారు. మీ చరిత్ర అదే" అని ఖర్గే విమర్శించారు. ప్రధాని మోదీ తరచూ తొలి ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూపై అవమానకర వ్యాఖ్యలు చేస్తున్నారని, అమిత్ షా కూడా అదే ధోరణిని అనుసరిస్తున్నారని ఆయన అన్నారు.

లోక్‌సభలో 12 గంటలపాటు సాగిన చర్చ

వందే మాతరం 150 ఏళ్ల ప్రయాణంపై లోక్‌సభలో సోమవారం జరిగిన ప్రత్యేక చర్చ దాదాపు 12 గంటలు కొనసాగింది. వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు పాల్గొని గీతం స్వాతంత్ర్య సమరంలో పోషించిన పాత్రను వివరించారు. బీజేపీ, ప్రతిపక్ష సభ్యులు పరస్పరం విమర్శలు చేసుకున్నప్పటికీ, గీతం దేశ చరిత్రలో ఉన్న ప్రాముఖ్యంపై అంగీకారం వ్యక్తమైంది.

వందే మాతరంఏ150 ఏళ్ల ప్రయాణం

1875 నవంబర్ 7న బంకిం చంద్ర చట్టోపాధ్యాయ గారు బంగదర్శన్ పత్రికలో వందే మాతరంను మొదట ప్రచురించారు. అనంతరం 1882లో ఆయన రచించిన ఆనందమఠంలో ఈ గీతాన్ని చేర్చారు. రవీంద్రనాథ్ ఠాగూర్ దీనికి స్వరపరిచారు. స్వాతంత్ర్య సమరంలో వందే మాతరం ఒక నినాదంగా, దేశాన్ని ఏకం చేసిన శక్తిగా నిలిచింది. 2024 నవంబర్ 7న 150వ వార్షికోత్సవం సందర్భంగా దేశవ్యాప్తంగా వేడుకలు జరిగాయి.

18వ లోక్‌సభ 6వ సెషన్, రాజ్యసభ 269వ సెషన్‌లు డిసెంబర్ 1న ప్రారంభమయ్యాయి. డిసెంబర్ 19తో ముగియున్నాయి. ఈ నేపథ్యంలో వందే మాతరం వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని లోక్‌సభ, రాజ్యసభల్లో ప్రత్యేక చర్చలు జరిగాయి. దేశభక్తి భావనను పునరుద్ధరించేలా పార్లమెంటు వేదికగా జరిగిన ఈ చర్చ దేశవ్యాప్తంగా దృష్టిని ఆకర్షించింది.

# సీఎం రేవంత్ బిజీ..బిజీ

మొదటి పేజీ తరువాయి...

ఎఫ్‌ఎంసీజీ తయారీ యూనిట్‌కు ఆర్‌సీపీఎల్, ఎలక్ట్రానిక్స్ కాంట్రాక్ట్ మ్యానుఫాక్చరింగ్ సేవల విస్తరణకు కైన్స్ టెక్నాలజీ ఒప్పందాలు కుదుర్చుకున్నాయి. రూ.9 వేల కోట్లు పెట్టుబడి పెట్టేందుకు జేసీకే ఇన్‌ఫ్రా, మూడు దశల్లో రూ.2,500 కోట్లు పెట్టుబడి పెట్టేందుకు ఆర్‌సీటీ ఎనర్జీ ఇండియా, 50 మెగావాట్ల క్లీన్ ఎనర్జీ డేటా సెంటర్‌కు అక్విలోన్ నెక్సస్, హైపర్‌స్కేల్ డేటా సెంటర్ క్యాంపస్ ఏర్పాటుకు ఏజీపీ గ్రూప్ ఒప్పందం కుదుర్చుకున్నాయి.

రూ.70 వేల కోట్లు పెట్టుబడి పెట్టనున్న ఏఐ-రెడీ డేటా పార్క్

రూ.2 వేల కోట్ల పెట్టుబడి పెట్టనున్న అరబిందో ఫార్మా

పెప్టైడ్స్ తయారీ అండ్ ఆంకాలజీ సీడీఎంవో యూనిట్ పెట్టనున్న గ్రాన్యుల్స్ ఇండియా

# ప్రభుత్వ నిబంధనలతో పౌరులు ఇబ్బందులు పడకూడదు

మొదటి పేజీ తరువాయి...

విషయాన్ని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరెన్ రిజుజు తెలిపారు. ఇండిగో సంక్షోభంపై ప్రధాని స్పందనకు సంబంధించిన వివరాలను కిరెన్ రిజుజు మీడియాతో పంచుకున్నారు. 'దేశంలోని ఏ పౌరుడూ ప్రభుత్వం నుంచి ఎలాంటి ఇబ్బందులను ఎదుర్కోకుండా చూసుకోవడం మన బాధ్యత. నియమాలు, నిబంధనలు మంచివే.. కానీ వాటిని వ్యవస్థను మెరుగుపరచడానికి మాత్రమే ఉపయోగించాలి. ప్రజలను వేధించడానికి కాదు. సామాన్య పౌరుల్ని ఇబ్బందిపెట్టే చట్టం, నిబంధన ఉండకూడదు' అని ప్రధాని పేర్కొన్నట్లు కిరెన్ రిజుజు తెలిపారు.

# సోనియా గాంధీకి ఢిల్లీ కోర్టు నోటీసులు

న్యూఢిల్లీ, డిసెంబర్ 9 (ప్రభాత ఉదయం)

కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ ఛైర్‌పర్సన్ సోనియా గాంధీకి ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టు మంగళవారం నోటీసులు జారీ చేసింది. భారత పౌరసత్వం పొందడానికి మూడేళ్ల ముందే, అంటే 1980లోనే ఆమె పేరు ఓటర్ల జాబితాలో చేరిందన్న ఆరోపణలపై దాఖలైన క్రిమినల్ రివిజన్ పిటిషన్‌ను న్యాయస్థానం విచారణకు స్వీకరించింది. ఈ వ్యవహారంపై సోనియా గాంధీతో పాటు ఢిల్లీ పోలీసులకు కూడా నోటీసులు పంపింది. వికాస్ త్రిపాఠి అనే వ్యక్తి ఈ పిటిషన్‌ను దాఖలు చేశారు. 1983 ఏప్రిల్‌లో సోనియా గాంధీకి భారత పౌరసత్వం లభించగా, అంతకుముందే 1980లో న్యూఢిల్లీ నియోజకవర్గ ఓటర్ల జాబితాలో ఆమె పేరును చేర్చారని పిటిషనర్ ఆరోపించారు. ఫోర్జరీ, తప్పుడు పత్రాలు సమర్పించడం వల్లే ఇది సాధ్యమైందని, దీనిపై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని కోరారు. అయితే, ఈ పిటిషన్‌ను మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ కోర్టు సెప్టెంబర్ 11న కొట్టివేసింది. కింది కోర్టు తీర్పును సవాలు చేస్తూ త్రిపాఠి ప్రత్యేక కోర్టును ఆశ్రయించారు. పిటిషనర్ తరఫున సీనియర్ న్యాయవాది పవన్ నారంగ్ వాదనలు వినిపించారు. వాదనలు విన్న ప్రత్యేక న్యాయమూర్తి విశాల్ గోగ్నే ఈ పిటిషన్‌ను విచారణకు స్వీకరించి, ప్రతివాదులకు నోటీసులు జారీ చేశారు. తదుపరి విచారణను 2026 జనవరి 6వ తేదీకి వాయిదా వేశారు. గతంలో మెజిస్ట్రేట్ కోర్టు, రాజ్యాంగంలోని ఆర్టికల్ 329 ప్రకారం ఎన్నికల సంబంధిత అంశాలలో న్యాయస్థానాల జోక్యం పరిమితంగా ఉంటుందని పేర్కొంటూ పిటిషన్‌ను తోసిపుచ్చింది. అయితే, ఇది ఎన్నికల ప్రక్రియకు సంబంధించినది కాదని, ఫోర్జరీ వంటి క్రిమినల్ నేరానికి సంబంధించినదని పిటిషనర్ వాదిస్తున్నారు. ఈ అంశం గతంలో రాజకీయంగానూ చర్చనీయాంశమైన సంగతి తెలిసిందే.

## నీలాంటి కుక్కలను మస్తు మందిని చూసాను

మొదటి పేజీ తరువాయి...

రాజకీయం రంజుగా మారింది. ఇటీవల జీహెచ్‌ఎంసీ పరిధిలో జాగృతి జనం బాట కార్యక్రమం నిర్వహించిన కవిత ఈ సందర్భంగా ఈ ప్రాంతంలోని బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలను టార్గెట్ చేశారు. ఈ క్రమంలో కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుపై కవిత చేసిన కామెంట్స్ కలకలం రేపాయి. ఆయన భూ కబ్జాలపై పెట్టిన దృష్టి ప్రజలపై పట్టి ఉంటే బాగుండేదని అన్నారు. కవిత ఆరోపణలపై ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఘాటుగా రియాక్ట్ అయ్యారు. నేను కవిత కబ్జాల చిట్టా విప్పితే దారుణంగా ఉంటుందని మండిపడ్డారు. అంతటితో ఆగకుండా నీ లాంటి కుక్కలను మస్తు మందిని చూశానని నీకు ఎవడు భయపడతాడు అంటూ ఓ రేంజ్ లో కౌంటర్ ఇచ్చారు. గల్లీ నుంచి ఢిల్లీ వరకు నీ అక్రమాలు, నీ మొగుడి అక్రమాలు బయటకు తీస్తే తట్టుకోలేరని ఇకనైనా ఇష్టం వచ్చినట్లు మాట్లాడటం బంద్ చేసి ప్రజా సేవ చేయడం నేర్చుకో అన్నారు. బట్టల షాపులు, బంగారం షాపులు వదలని నీవు నన్ను కబ్జాదారుడని అంటావా అంటూ ఫైర్ అయ్యారు. మంత్రి పదవులు ఎంతకు అమ్ముకున్నావో అందరికీ తెలుసని నీ అత్తగారి ఊర్లో నీకు గెలవడం చేతకాలేదని దుయ్యబట్టారు. కేటీఆర్, హరీశ్ రావును జైలుకు పంపాలని రేవంత్ రెడ్డితో కలిసి కుట్ర చేస్తున్న సంగతి మాకు తెల్వదు అన్నుకున్నావా? గల్లీ నుంచి ఢిల్లీ వరకు నీ అక్రమాలు తీస్తే తల ఎక్కడ పెట్టుకుంటావు అని ప్రశ్నించారు. కేసీఆర్ దేవుడని ఆయన పేరును, పార్టీని సర్వనాశనం చేయాలని చూస్తోందన్నారు. వ్యక్తిగతంగా మాట్లాడాలంటే తట్టుకోలేవ్ అంటూ కౌంటర్ ఇచ్చారు. ప్రజలకు పాలకుల మధ్య తేడా ఇప్పటికే అర్థమైందని, కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి కావాలని ప్రజలు ఎదురుచూస్తున్నారని హరీశ్‌రావు అన్నారు. కాంగ్రెస్ నాయకులు తెలంగాణ ఉద్యమ చరిత్రను వక్రీకరించే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. తెలంగాణను కాపాడుకోవడానికి అందరూ ఏకం కావాలని ఆయన పిలుపునిచ్చారు.



## ప్రభుత్వ భూముల్లో కబ్జాలకు పాల్పడితే చర్యలు తప్పవు

### 181 సర్వే నెంబర్ లో అక్రమ నిర్మాణాల కూల్చివేతలు

### ఆర్ ఐ జయప్రకాశ్ నారాయణ

పటాన్ చెరు, డిసెంబర్ 9 (ప్రభాత ఉదయం):

ప్రభుత్వ భూముల్లో కబ్జాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని జిన్నారం ఆర్ ఐ జయప్రకాశ్ నారాయణ హెచ్చరించారు. మంగళవారం ఖాజిపల్లిలోని ప్రభుత్వ భూమి సర్వే నెంబరు 181 లో అక్రమంగా నిర్మించిన పునాదులను బొల్లారం పోలీసులు,, మున్సిపల్ అధికారుల సహకారంతో కూల్చివేశారు. ఈ సందర్భంగా ఆర్ ఐ జయప్రకాష్ నారాయణ మాట్లాడుతూ కాజిపల్లి లోని 181 సర్వే నెంబర్ లో ప్రభుత్వ భూముల్లో కొంత మంది అక్రమ నిర్మాణాలు చేస్తున్నారని వాటి పై చర్యలు కోరుతూ ఖాజిపల్లి గ్రామస్తులు సోమవారం డిప్యూటి తహశీల్దార్ కి పిర్యాదు చేయగా, ఉన్నతాధికారులు ఆదేశాల మేరకు అక్రమ నిర్మాణాలను కూల్చివేశామని ఆర్ ఐ తెలిపారు.

## ఆమరణ నిరాహార దీక్ష చేపట్టి తెలంగాణను సాధించిన ఘనత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కుతుంది

### ఫతేనగర్ డివిజన్ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్



బాలానగర్, డిసెంబర్ 9 (ప్రభాత ఉదయం) తెలంగాణ రాష్ట్రాన్ని సాధించేందుకు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆమరణ నిరాహార దీక్ష చేపట్టి తెలంగాణ ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించారని ఫతేనగర్ డివిజన్ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ అన్నారు. దీక్షా విజయ్ దివాస్ సందర్భంగా మంగళవారం ఫతేనగర్ డివిజన్ ఫ్లైఓవర్ పక్కన ఉన్న తెలంగాణ తల్లి విగ్రహానికి సతీష్ గౌడ్ స్థానిక నాయకులతో కలిసి పూలమాలలు వేసి మిఠాయిలు పంచుకొని సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఆనాడు చావు నోట్లో తలపెట్టి కేసీఆర్ తెలంగాణను సాధించారు కాబట్టే ఈరోజు తెలంగాణ సస్యశ్యామలమై ప్రజలు సుఖసంతోషాలతో ఉన్నారని అన్నారు. రానున్న కాలంలో కూడా కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి గా చేసుకొని తెలంగాణ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు బిక్షపతి, కన్నయ్య, కులాల రాము, ఉమావతి, అఫ్జల్, కుమారి, శౌకత్, బసవరాజు, కర్ణాకర్, బాగయ్య, సురేంద్ర నాయుడు, శేఖర్, రామ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.




## బండ్లగూడ భవాని కాలనీలో రక్తదాన శిబిరం

### రక్తం దానం చేసిన కాలనీ వాసులు

బండ్లగూడ, డిసెంబర్ 9(ప్రభాత ఉదయం) గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బండ్లగూడ సర్కిల్ పరిధిలోని భవాని కాలనీలో రక్తదాన శిబిరం కాలనీవాసులు నిర్వహించారు. కాలనీకి చెందినశ్రీనివాస్ జన్మదినాన్ని పురస్కరించుకొని ఆయన కుటుంబ సభ్యులు గణపతి మండపం లో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ రక్తదాన శిబిరంలో కాలనీ కి చెందిన ఎంతో మంది నివాసులు పాల్గొని తలసేమియా బాధిత పిల్లల కోసం రక్తదానం చేశారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి పూర్తి సహకారం , ప్రోత్సాహం అందించిన భవాని కాలనీ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్‌కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమం సమాజంలోని ఐక్యతను, సేవాభావాన్ని ప్రతిబింబిస్తుందని కాలనీ అసోసియేషన్ ఆశాభావం వ్యక్తం చేసింది. కాలనీ అసోసియేషన్ ఆధ్వర్యంలో భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించి స్ఫూర్తిదాయకంగా నిలుస్తామని అసోసియేషన్ ప్రతినిధులు తెలిపారు.

## బేసిక్ మౌంటెనీరింగ్ కోర్సును విజయవంతంగా పూర్తి చేసిన హర్ష వర్ధన్



కూకట్ పల్లి, డిసెంబర్ 9 (ప్రభాత ఉదయం) బి ఎన్ ఎన్సీసీ, 10/2 కంపెనీ, వివేకానంద డిగ్రీ కాలేజీకి చెందిన హర్ష వర్ధన్ నవంబర్ 2 నుండి డిసెంబర్ 5 వరకు నిర్వహించిన బీఎంసీ (బేసిక్ మౌనంట్ఇనీరింగ్ కోర్స్) ను విజయవంతంగా పూర్తి చేశారు. ఈ శిక్షణ శిబిరం సిక్కింలోని ఇండియన్ హిమాలయన్ సెంటర్ ఫర్ అడవెంచర్, ఈ సి ఓ టూరిజం (ఐ హెచ్ సి ఏ ఈ ) లో జరిగింది. ఈ కోర్స్‌లో భాగంగా హర్ష వర్ధన్ పర్వతారోహణలో అవసరమైన అనేక సాంకేతికతలను నేర్చుకున్నారు. ముఖ్యంగా ట్రెక్కింగ్, జుమరింగ్, రాపెల్లింగ్, డిసెండింగ్, స్నో వాక్, ఐస్ ఆక్స్ వినియోగం, ఐస్ వాల్ వాక్, రోప్ ఫిక్సింగ్ వంటి పద్ధతులపై ప్రత్యేక శిక్షణ పొందారు. అదేవిధంగా అత్యంత కీలకమైన సెల్ఫ్ - అరెస్ట్ టెక్నిక్స్ నేర్చుకొని ప్రాక్టికల్‌గా అభ్యాసం చేశారు. శిక్షణ సమయంలో 5,200 మీటర్ల ఎత్తును విజయవంతంగా అధిరోహించడం ఆయన కోర్సులో విశిష్ట ఘట్టంగా నిలిచింది. భవిష్యత్తులో మరిన్ని శిఖరాలను అధిరోహించాలని, పర్వతారోహణ రంగంలో ముందుకు సాగాలని హర్ష వర్ధన్ లక్ష్యంగా పెట్టుకున్నారు.

## ప్రజల మనోభావాలను గౌరవించి తెలంగాణ ప్రత్యేక రాష్ట్రాన్ని ఇచ్చింది సోనియా గాంధీ

### హైదరాబాద్ ను ప్రపంచ పటంలో సగర్వంగా నిలబెట్టేందుకు రేవంత్ విశేష కృషి చేస్తున్నారు

### టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్




కూకట్ పల్లి, డిసెంబర్ 9 (ప్రభాత ఉదయం) ఏఐసిసి అగ్ర నాయకురాలు సోనియాగాంధీ 79వ జన్మదిన వేడుకలు కూకట్ పల్లి నియోజకవర్గంలో మంగళవారం పార్టీ నాయకులు కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గం పార్టీ కార్యాలయం హేమదుర్గ భవన్ లో టిపిసిసి ఉపాధ్యక్షుడు, జహీరాబాద్ పార్లమెంటు నియోజకవర్గం కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ ఆధ్వర్యంలో భారీగా హాజరైన కాంగ్రెస్ కార్యకర్తల ఆనందోత్సాహాల మధ్య గొప్పగా జరిగాయి. బండి రమేష్ కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంచారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ సోనియా గాంధీ గొప్ప మానవతా మూర్తి అని తెలంగాణ ఇవ్వడం వల్ల పార్టీ ప్రయోజనాలకు పెద్ద ఎత్తున నష్టం జరుగుతుందని తెలిసినా ఇక్కడ ప్రజల మనోభావాలను గౌరవించి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసి సోనియా గాంధీ గొప్ప త్యాగం చేసిందని కొనియాడారు. ప్రత్యేక రాష్ట్రం ఇస్తే తమ పార్టీని కాంగ్రెస్ పార్టీలో విలీనం చేస్తానని కెసిఆర్ సోనియా అమ్మను నమ్మించి మోసం చేశారని రమేష్ ధ్వజమెత్తారు. డైనమిక్ సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ అన్ని రంగాల్లో సర్వతోముఖాభివృద్ధిని సాధిస్తుందన్నారు. గత పాలకుల కారణంగా సంపన్నమైన రాష్ట్రం అప్పుల పాలైన వాటిని తీపిస్తూ ఎన్నికల హామీలను రేవంత్ రెడ్డి నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. హైదరాబాద్ ను ప్రపంచ పటంలో సగర్వంగా నిలబెట్టేందుకు రేవంత్ విశేష కృషి చేస్తున్నారని రమేష్ కితాబునిచ్చారు. విద్య వైద్యరంగంలో పేద ప్రజలకు పెద్ద ఎత్తున లబ్ధి చేకూరేలా రేవంత్ రెడ్డి చర్యలు తీసుకున్నారు అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, బ్లాక్ అధ్యక్షులు, మార్కెటింగ్ కమిటీ మెంబర్స్, టెంపుల్ కమిటీ మెంబర్స్ , డివిజన్ అధ్యక్షులు, బ్లాక్ మహిళా అధ్యక్షురాలు, డివిజన్ మహిళా అధ్యక్షురాలు , యూత్ కాంగ్రెస్, ఎన్ ఎస్ యు ఐ నాయకులు, మైనారిటీ నాయకులు, ఎస్సీ సెల్ నాయకులు, బీసీ సెల్ నాయకులు, సేవ్ దళ్ నాయకులు, కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# రేపే మొదటి విడత పంచాయతీ ఎన్నికలు

### పటాన్ చెరు పరిధిలో కాంగ్రెస్ గట్టెక్కేనా ?

### మెజారిటీ పంచాయతీల్లో కాంగ్రెస్ అభ్యర్థుల ఎదురీత



పటాన్ చెరు, డిసెంబర్ 9 (ప్రభాత ఉదయం)తెల్లవారితే పంచాయతీ ఎన్నికలు గెలుపు కోసం పోరాడుతున్న అభ్యర్థులు తమ తమ ప్రయత్నాలను ముమ్మరం చేశారు. ముఖ్యంగా పటాన్ చెరు నియోజకవర్గ పరిధిలోని 11 పంచాయతీలకు మొదటి విడతలో భాగంగా ఎన్నికలు జరగనున్నాయి. ప్రచార పర్వం ఇప్పటికే ముగిసింది. ఇక ఓటర్లను ప్రలోభాలకు గురి చేయడానికి ఎవరికి వారు సన్నాహాలు చేసుకుంటున్నారు. కాగా నియోజకవర్గ పరిధిలోని గుమ్మడిదల మండల పరిధిలోని 8 పంచాయతీలు, పటాన్ చెరు మండల పరిధిలోని 3 పంచాయితీల్లో అన్ని పార్టీల అభ్యర్థులు విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఆయా పార్టీల నేతలు కూడా ఇంటింటా ప్రచారం చేపట్టారు. ముఖ్యంగా అధికార కాంగ్రెస్ పార్టీ, బిఆర్ ఎస్ పార్టీ తరపున పోటీ చేస్తున్న అభ్యర్థుల మధ్యలో తీవ్రమైన పోటీ ఉంది. కొన్ని చోట్ల బిజెపి అభ్యర్థులు కూడా గట్టి పోటీ ఇస్తున్నారు. కాకపోతే ప్రధానంగా రెండు పార్టీలు నువ్వా, నేనా అన్నట్లు తలపడుతున్నాయి. సర్వశక్తులు ఒడ్డి గెలుపు కోసం కృషి చేస్తున్నారు. కాగా ఈ ప్రయత్నంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు ఎదురు గాలి వీస్తోంది. నియోజకవర్గ పరిధిలోని నాయకుల మధ్య సమన్వయ లోపం పార్టీ తరపున పోటీ చేస్తున్న అభ్యర్థుల పాలిట శాపంగా మారుతోంది. రాష్ట్రంలో ప్రభుత్వం అధికారంలో ఉండి కూడా కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం ఎదురీదడం చూస్తుంటే పార్టీ పరిస్థితిని అంచనా వేయవచ్చు. ఇలా నియోజకవర్గ స్థాయి నేతల మధ్య ఉన్న దూరం తమ పార్టీ అభ్యర్థుల గెలుపుకు దోహదపడుతుందని ప్రతిపక్ష పార్టీల నేతలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా పార్టీ నేతలు కలిసికట్టుగా పనిచేసి అభ్యర్థుల గెలుపు కోసం ప్రయత్నం చేయాలని సగటు కాంగ్రెస్ కార్యకర్త కోరుకుంటున్నాడు. పంచాయతీ ఎన్నికల ఫలితాల అనంతరమైనా ఆ పార్టీ నాయకులు ఎలా పని చేస్తారో ఎదురు చూడాల్సిందే.

# మొదటి విడత ఎన్నికకి పక్కాగా ఏర్పాట్లు

### జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

జనగామ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 09(ప్రభాత ఉదయం): ఈ నెల 11 వ తేదీన జరిగే మొదటి విడత ఎన్నికలను సమర్థవంతం గా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. మొదటి విడత ఎన్నికల ఏర్పాట్ల మీద తహసీల్దార్, ఎంపీడీఓ లకు మంగళవారం గూగుల్ మీటింగ్ ద్వారా కలెక్టర్ దిశా నిర్దేశం చేసారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రేపు ఏర్పాటు చేసే డిస్ట్రిబ్యూషన్ సెంటర్ లో పక్కాగా అన్ని ఉండాలన్నారు.పోలింగ్ సిబ్బంది మెటీరియల్ వెరిఫికేషన్




చేసుకోవాలని,చెక్ లిస్ట్ ప్రకారం గా అన్ని తీసుకున్నాకనే పోలింగ్ కేంద్రాలకు వెళ్లాలన్నారు. ట్రైనింగ్ సెంటర్ ని కూడా పెట్టాలని, మాస్టార్ ట్రైనర్ లు పోలింగ్ అధికారుల సందేహాలను నివృత్తి చేయాలన్నారు. సర్పంచ్,వార్డ్ కి ఎన్నికల కి తగ్గట్టు గా బ్యాలట్ పేపర్ పంపిణి పక్కాగా జరగాలన్నారు. ప్రతీ బ్యాలట్ పేపర్ మీద ఆర్ఓ సంతకం ఉండాలన్నారు. వెబ్ క్యాస్టింగ్ ప్రక్రియ పక్కాగా జరగాలని, ప్రతీ పోలింగ్ అధికారి తప్పకుండ ఐడి కార్డు కలిగి ఉండాలని, నిర్ణిత గడువు లో వివిధ రకాల నివేదిక లు ఇవ్వాలన్నారు. పోలింగ్ కేంద్రాలలో పోలింగ్ సిబ్బంది కి ఇబ్బందులు లేకుండా తగు సౌకర్యాలు ఉండాలన్నారు.కౌంటింగ్ అయిపోయాక వెంటనే ఉప సర్పంచ్ ఎన్నికని నిర్వహించాలన్నారు.ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 1 వరకే ఎన్నిక సమయం ఉన్నందున వంద శాతం పోలింగ్ జరిగేలా గ్రామాల్లో టామ్ టామ్ వేపించి ఓటర్ల కు అవగాహన కల్పించాలన్నారు.

# వాహన యజమానులకు జరిమానా విధింపు

జనగామ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 09 (ప్రభాత ఉదయం) : జనగామ పట్టణంలో సౌండ్ పొల్యూషన్తో ప్రజలకు ఇబ్బంది చేస్తున్న ఆరు రాయల్ ఎన్ఫీల్డ్ వాహనాల సైలెన్సర్స్ సీజ్ చేసినట్లు సీఐ సత్యనారాయణ రెడ్డి తెలిపారు. మంగళవారం వరంగల్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ఆదేశాల మేరకు జనగామ డీసీపీ రాజ మహేంద్ర నాయక్ ఉత్తర్వుల మేరకు స్థానిక ఎస్ఎచ్ఓ సత్యనారాయణ రెడ్డి, ట్రాఫిక్ ఎస్ఐ చెన్నకేశవులు ట్రాఫిక్ సిబ్బందితో కలిసి జనగామ పట్టణంలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా జనగామ పోలీస్ స్టేషన్లో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ



జనగామ పట్టణంలో సౌండ్ పొల్యూషన్తో ప్రజలకు ఇబ్బంది చేస్తున్న ఆరు రాయల్ ఎన్ఫీల్డ్ వాహనాల సైలెన్సర్స్ సీజ్

సందర్భంగా సీఐ సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ జనగామ పట్టణంలో సౌండ్ పొల్యూషన్ కలిగిస్తూ ప్రజలకు తీవ్ర ఇబ్బంది చేస్తున్న ఆరు రాయల్ ఎన్ఫీల్డ్ వాహనాలను గుర్తించి వాటి నుంచి సైలెన్సర్స్ సీజ్ చేసి వాహన యజమానులకు తగు జరిమానా విధించినట్లు తెలిపారు. జనగామ పట్టణం లో సౌండ్ పొల్యూషన్ చేస్తూ ప్రజలను ఇబ్బందిలకు గురి చేసిన, భయ భ్రాంతులకు గురి చేసిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోబడును అని హెచ్చరించారు.




## జనగామ జిల్లా కలెక్టరేట్‌లో తెలంగాణ తల్లి విగ్రహ ఆవిష్కరణ

జనగామ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 09(ప్రభాత ఉదయం): జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం ఆవరణంలో ఏర్పాటు చేసిన తెలంగాణ తల్లి విగ్రహాన్ని మంగళవారం జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు పింకేష్ కుమార్, బెన్ షాలోమ్, డీసీపీ రాజ మహేంద్ర నాయక్, సీఈఓ జడ్పీ మాధురి షా, వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

## పోలింగ్ రోజు స్థానిక సెలవు

### జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



జనగామ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 09(ప్రభాత ఉదయం): జిల్లాలో మూడు విడత లుగా జరిగే గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంగా ఆయా మండలాల్లో పోలింగ్ రోజు స్థానిక సెలవులు ఇవ్వనున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.డిసెంబర్ 11, 14, 17 తేదీల్లో పంచాయతీ ఎన్నికలు జరుగుతుండగా ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆయా చోట్లలో స్థానికంగా సెలవులు ప్రకటించినట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పేర్కొన్నారు.

## మద్యం మత్తులో యువకుల వీరంగం

గద్వాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 9 (ప్రభాత ఉదయం)జిల్లా కేంద్రంలోని ఓ పోటో స్టూడియోలో మద్యం మత్తులో పరస్పరం దాడులకు పాల్పడ్డారు. అంతటితో ఆగకుండా బయటకు వచ్చి రహదారిపై వీరంగం సృష్టించారు. ఈ ఘటన సోమవారం మద్య రాత్రి జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని కృష్ణవేణి చౌరస్తాలో చోటు చేసుకుంది. ఈ ఘటనలో ఒకరికి తీవ్రగాయాలు కాగ, ఇద్దరికి గాయాలయ్యాయి. వివరాలోకి వెళ్లితే... సోమవారం రాత్రి గద్వాల పట్టణం కృష్ణవేణి చౌరస్తాలో గల వంశీ పోటొ స్టూడియోలో పోటొ స్టూడియో నిర్వాహకుడు వంశీ, పోటో స్టూడియోలో పని చేసే అనిల్, వసంత్ తో పాటు బుల్లెట్ వంశీ, అరవింద్ అందరు కలిసి పోటో స్టూడియోలో కూర్చుని మద్యం సేవిస్తున్నారు. మద్య రాత్రి సమయంలో పోటో స్టూడియోలో పని చేసే అనీల్ స్టూడియోను మూసి వేసే తరుణంలో.. మాటా మాటా పెరిగి కత్తితో పరస్పరం దాడులు చేసుకున్నారు. ఈ ఘటనలో వసంత్ కు తీవ్రంగా గాయపడ్డారు. బుల్లెట్ వంశీ, అరవింద్ లకు స్వల్ప గాయాలయ్యాయి. గాయపడిన వారిని గద్వాల ఆసుపత్రికి తరలించారు. వసంత్ పరిస్థితి విషమించడంతో మెరుగైన వైద్యం కోసం కర్నూల్ ఆసుపత్రికి తరలించారు. సమాచారం తెలుసుకున్న గద్వాల టౌన్ పోలీసులు హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని పరిస్థితిని అదుపులోకి తీసుకవచ్చారు. అర్ధరాత్రి దాక మద్యం సేవించిన అనంతరం పోటో స్టూడియో మూసి వేసేందుకు ప్రయత్నిస్తున్న తరుణంలో మాటమాట పెరగడంతో పరస్పరం దాడి చేసుకన్నట్లు గద్వాల పోలీసులు బావిస్తున్నారు. కాగ పోటో స్టూడియోలో మొదట పోటొ స్టూడియో నిర్వాహకుడు వంశీతోపాటు బుల్లెట్ వంశీ, అనీల్ కూర్చొని మద్యం సేవిస్తున్నారు. పోటో స్టూడియో వంశీకి మద్యం మత్తు ఎక్కువ కావడంతో స్టూడియో పైన ఉన్న లాడ్జీలో పడుకున్నేందుకు వెళ్లాడు. కొద్ది సేపటికి అరవింద్ వచ్చి బుల్లెట్ వంశీ, అనీల్ తో కలిసి మద్యం తాగుతున్నారు. కొద్ది సేపటికి తర్వాత అక్కడికి వచ్చిన వసంత్ పోటో స్టూడియోలో సిట్టింగ్ ఉన్న వారితో కలిసి మద్యం తాగుతున్నారు. ఈ క్రమంలో అనిల్ పోటో స్టూడియో మూసివేసేందుకు సిద్దమవుతున్న సమయంలో వసంత్ అనే యువకుడు, అరవింద్ పై దాడి చేశాడు. ఆతర్వాత బుల్లెట్ వంశీపై దాడి చేసినట్లు తెలుస్తోంది. మద్యం మత్తులోనే ఇదంతా జరిగినట్లు తెలుస్తోంది. జిల్లా కేంద్రంలో మద్య రాత్రి వరకు మందుబాబులు వీరంగం సృష్టిస్తున్న పోలీసులు గస్తీ కరువైనట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీనిపై గద్వాల సీఐ టంగుటూరి శ్రీనును వివరణ కోరగా... పరస్పరం దాడులు చేసుకున్నది వాస్తవమేనని, కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# 'విజయ దివస్'ను ఘనంగా నిర్వహించిన బీఆర్ఎస్ నాయకులు

పటాన్ చెరు, డిసెంబర్ 9 (ప్రభాత ఉదయం): తెలంగాణ రాష్ట్ర సాధన చరిత్రలో మైలురాయిగా నిలిచిన 2009 డిసెంబర్ 9 సందర్భాన్ని పురస్కరించుకొని, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్రవ్యాప్తంగా 'విజయ దివస్'ను భారీ స్థాయిలో నిర్వహించింది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీష్ రావు పిలుపు మేరకు పటాన్‌చెరు నియోజకవర్గంలో కూడా ఈ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ కోఆర్డినేటర్ ఆదర్శ్ రెడ్డి, కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ లు స్థానిక ఐ.బి బంగ్లా ఆవరణలోని



తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేసి, పాలాభిషేకం చేసి రాష్ట్ర సాధనలో తెలంగాణ తల్లి పాత్రకు ఘన నివాళి అర్పించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహం, ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహాలకు పూలమాలలు వేశారు. తరువాత పటాన్‌చెరులోని ఏరియా హాస్పిటల్‌లో రోగులకు పండ్లు పంపిణీ చేసారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ శ్రీకాంత్ గౌడ్, తెల్లపూర్ మాజీ మున్సిపల్ చైర్మన్ సోమిరెడ్డి, మాజీ కార్పొరేటర్ తొంటే అంజయ్య, శ్రీధర్ చారి, పృథ్వీరాజ్,బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, మహిళలు, కార్యకర్తలు మరియు ఎంపిఆర్ యువసేన సభ్యులు పాల్గొన్నారు. ప్రజలు, యువత భారీగా హాజరై 'జై తెలంగాణ' నినాదాలు చేశారు.



## కొత్తకోట పోలీస్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్ పి సునీతా రెడ్డి

### కేసుల్లో సీజ్ అయిన వాహనాల క్రమబద్ధీకరణపై ఎస్పీ ఆదేశాలు

కొత్తకోట, డిసెంబర్ 9 (ప్రభాత ఉదయం) వనపర్తి జిల్లా ఎస్పీ సునీతారెడ్డి కొత్తకోట పోలీస్టేషన్‌ను మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టేషన్ ప్రాంగణం, రిసెప్షన్, లాక్‌ప్, రికార్డు గదులను, కేసుల్లో సీజ్ అయి పోలీస్టేషన్లో ఉన్న వాహనాలను పోలీస్టేషన్ పరిసరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ సునీత రెడ్డి మాట్లాడుతూ... పోలీస్టేషన్ అనేది ప్రజలకున్న మొదటి నమ్మకం. ఇక్కడికి అడుగు పెట్టిన పౌరుడు ముందుగా స్టేషన్ రూపం చూస్తాడు, తర్వాత పోలీసు సేవను చూస్తాడు అని అన్నారు. పరిశుభ్రతలో రాజీ ఉండకూడదని పనిఒత్తిడి ఎంత ఉన్నా, స్టేషన్‌ను శుభ్రంగా ఉంచడం ప్రతి ఒక్కరి విధని అలాగే నేర నిరోధం కేవలం నేరస్థుడిని పట్టుకోవడంలోనే కాక, కేసులకు సంబంధించిన అన్ని సాక్ష్యాలను సమగ్రంగా కాపాడడంలో ఉందని ఎస్పీ స్పష్టం చేశారు. ప్రతి అధికారి తన విధులు ప్రజల న్యాయపోరాటానికి బాటలు వేయడంలో కీలకమని సూచించారు.స్టేషన్ ప్రాంగణ పరిశుభ్రత లేమిని సూచిస్తూ పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని హెచ్చరించారు.అదేవిదంగా స్టేషన్ ఆవరణలో కేసుల్లో సీజ్ చేసిన వాహనాలు క్రమబద్ధంగా, శుభ్రంగా లేకుండా ఉన్న విషయాన్ని గుర్తించి కేసులో సీజ్ అయిన వాహనం అనేది కేవలం పరికరం కాదు అది న్యాయానికి మౌన సాక్ష్యం. అలాంటి సాక్ష్యాన్ని నిర్లక్ష్యం చేయరాదాని వెంటనే వాహనాలన్నింటినీ శుభ్రపరచి, కేసు వారీగా క్రమబద్ధీకరించి, రికార్డుల్లో సరిగా నమోదు చేయాలని ఎస్పీ అన్నారు. ఈ తనిఖీలో ఏఆర్ అదనపు ఎస్పీ వీరారెడ్డి, వనపర్తి డీఎస్పీ వెంకటేశ్వరరావు, సీఐ రాంబాబు, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్లు శ్రీనివాస్,అప్పలనాయుడు, ఎస్సై ఆనంద్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



మీడియాతో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి

## కురుమూర్తి స్వామి మీద ఒట్టు గుడి కాడి హామీ ఏమైంది:మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి

కొత్తకోట, డిసెంబర్ 9 (ప్రభాత ఉదయం) కురుమూర్తి స్వామి మీద ఒట్టు పెట్టి గుడి కాడ హామీ ఇస్తివి వంద రోజుల్లో 6 గ్యారంటీలను అమలు చేపిచ్చే బాధ్యత నాది అని చెప్తివి ఎక్కడ పాయే మహిళలకు 2500, ముసలోళ్లకు 4000, తులం బంగారం, రైతుబంధు, రుణమాఫీ, రెండు లక్షల ఉద్యోగాలు, ఎక్కడి పాయే నీ హామీలు అంటూ మాజీఎమ్మెల్యే ఆలవెంకటేశ్వర్ రెడ్డి స్థానిక దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి పై ఘాటుగా విమర్శించారు. మంగళవారం కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో దీక్ష విజయ్ దివస్ అనే కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి తెలంగాణ తల్లికి విగ్రహానికి పాలాభిషేకం చేశారు. అనంతరం బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అల మాట్లాడుతూ...అంబేద్కర్ స్ఫూర్తితో తెలంగాణ సాధించుకున్నామని కెసిఆర్ నాయకత్వంలో తెలంగాణను అభివృద్ధిలో ముందుకు తీసుకువెళ్లడం జరిగిందని, కాంగ్రెస్ మాయమాటలకు మోసపోయి ఓటు వేస్తే 60 ఏళ్ల కు వెనక్కి నెట్టబడిందని ఆవేదన వ్యక్తం చేశారు. రెండేళ్లు అయింది కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి ఏం సాధించారని విజయోత్సవాలు జరుపుకుంటున్నారని, కెసిఆర్ ను తిట్టడం తప్ప చేసింది ఏమీ లేదని అన్నారు. కాంగ్రెసోళ్లు గ్రామాలకు వస్తున్నారని సామాన్య జనాలు ఆలోచన చేసి ఇవాళ అమలు కాని హామీలు ఇచ్చారని ఈ హామీలు అమలు కావాలంటే కాంగ్రెస్ పార్టీ తరఫున నిలబడ్డ ప్రతి అభ్యర్థిని ఓడించాలనిపిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా జెడ్పి వైస్ చైర్మన్ వామన్ గౌడ్, మాజీ ఎంపీపీ గుంత మౌనిక,పి.విశ్వేశ్వర్,చెన్నకేశవరెడ్డి, అయ్యన్న, రవీందర్ రెడ్డి, జగన్ మోహన్ రెడ్డి, వసీంఖాన్, నాగన్న,ప్రేమదానం, షేక్ వహీద్,తదితరులు పాల్గొన్నారు.

# దేశం, ప్రజల కోసం నిస్వార్థంగా పనిచేసిన నాయకురాలు సోనియా గాంధీ

### డీసీసీ అధ్యక్షురాలు ధన్వంతి లకావత్

### జనగామలో ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

జనగామ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 09 (ప్రభాత ఉదయం): కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియా గాంధీ 78వ జన్మదినం సందర్భంగా జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ నేతల మధ్య కేక్ కట్ చేసి ఘనంగా వేడుకలు నిర్వహించారు.అనంతరం డీసీసీ అధ్యక్షురాలు లకావత్ ధన్వంతి లక్ష్మీనారాయణ నాయక్ మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్ర ప్రధాత , ఈ రోజు భారత రాజకీయాల్లో విలువలు, నిబద్ధతకు ప్రతీక అయిన సోనియా గాంధీ 78వ జన్మదిన సందర్భంగా రాష్ట్రం లో అన్ని జిల్లాలో కలెక్టర్ కార్యాలయాల్లో తెలంగాణ తల్లి విగ్రహ ఆవిష్కరణ జరగడం గర్వకారణంగా ఉందని,దేశం, ప్రజల కోసం నిస్వార్థంగా పనిచేసిన నాయకురాలు అన్నారు.కాంగ్రెస్ పార్టీని కష్టకాలంలో ముందుకు నడిపించిన దృఢ నాయకత్వం. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో కీలక



పాత్ర పోషించిన చారిత్రాత్మక నిర్ణయమన్నారు. ఆమె ఆరోగ్యం, ఆయురారోగ్యం, దీర్ఘాయువు కోసం మనస్ఫూర్తిగాఆకాంక్షిస్తున్నామన్నారు.ఆమె చూపించిన విలువలు, సేవా భావం మనందరికీ ప్రేరణ అని తెలిపారు.ఈ కార్యక్రమం లో పీసీసీ మెంబర్స్ చెంచారాపు శ్రీనివాస్ రెడ్డి, లకావత్ లక్ష్మీనారాయణనాయక్,మాజీ మునిసిపల్ చైర్మన్ వేమల్ల సత్యనారాయణ రెడ్డి, డాక్టర్ సిఎచ్. రాజమౌళి, పాక్స్ డైరెక్టర్ వంగాల మల్లారెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎర్రమళ్ళ సుధాకర్, కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షుడు బుచ్చి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# పెట్టుబడులకు హైదరాబాద్ బెస్ట్ డెస్టినేషన్

### సీఎం రేవంత్ రెడ్డి కృషి భవిష్యత్తరాలకు భరోసా

### సీఎం రేవంత్ రెడ్డి ముందుచూపు గల నాయకత్వంలో తెలంగాణ తన సాహసోపేతమైన, భవిష్యత్ దృక్పథాన్ని జీవం పోస్తోంది

### పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి, తెలంగాణ నేరేడ్కో ఉపాధ్యక్షులు డా .సత్యం శ్రీరంగం

కూకట్ పల్లి, డిసెంబర్ 9 (ప్రభాత ఉదయం) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మీర్‌ఖాన్‌పేట్‌లోని భారత్ ఫ్యూచర్ సిటీలో నిర్వహిస్తున్న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ రెండో రోజు కార్యక్రమంలో తెలంగాణ ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, హైడ్రా కమిషనర్ ఏవి రంగనాథ్ తో కలిసి పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి, తెలంగాణ నేరేడ్కో ఉపాధ్యక్షులు డా. సత్యం శ్రీరంగం పాల్గొన్నారు. ఈ సందర్బంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ అంతర్జాతీయ పెట్టుబడుల ఆకర్షణ, తెలంగాణ రైజింగ్ విజన్ డాక్యుమెంట్ ఆవిష్కరించే లక్ష్యంగా



నిర్వహిస్తున్న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌కు అత్యుత్తమ స్థాయిలో ఏర్పాట్లు చేసారన్నారు. 2047 నాటికి %వి%3 ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థను సాధించడానికి ధైర్యమైన మౌలిక సదుపాయాల విస్తరణ, స్పష్టమైన రోడ్ మ్యాప్‌తో తెలంగాణ కొత్త వృద్ధి దశలోకి ప్రవేశిస్తోంది అన్నారు. తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ రెండు రోజులకు కలిపి 5,39,495 లక్షల కోట్లు పెట్టుబడులు, డీప్ టెక్, గ్రీన్ ఎనర్జీ, ఏరోస్పేస్ రంగాల్లో పెట్టుబడులు, రాష్ట్రాభివృద్ధికి, ఉద్యోగాల కల్పనకు ఈ పెట్టుబడులు దోహదం చేస్తాయి అన్నారు. పాలనా విధానాల్లో స్పష్టత, అభివృద్ధి ప్రణాళికలో వేగం, భవిష్యత్తు విషయంలో ఆశావాహ దృక్పథంతో తెలంగాణ పరుగులు తీస్తుందని చెప్పడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ఫ్యూచర్ సిటీలో తెలంగాణ రైజింగ్ 2047 గ్లోబల్ సమ్మిట్ పెద్ద ఎత్తున నిర్వహిస్తుందన్నారు. ప్రస్తుతం తెలంగాణ ఎకానమీ 185 బిలియన్ డాలర్లుగా ఉంది. రాబోయే 22 ఏళ్లలో ఈ ఎకానమీని 3 ట్రిలియన్ డాలర్లకు పెంచడమే మా లక్ష్యం అని అన్నారు. ఉద్యోగిత, ఉపాధికల్పన, ఆర్థికాభివృద్ధి సాధనే రేవంత్ పాలనా ప్రధాన లక్ష్యంగా సాగుతుంది అన్నారు. తెలంగాణ విజన్ విశ్వవ్యాప్తంగా విస్తరింపచేసి పెట్టుబడులను, పరిశ్రమలను ఆహ్వానించి రాష్టాన్ని అన్ని రంగాల్లో బలోపేతం చేసే లక్ష్యంగా ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు. సబ్బండ వర్గాలు బలమైన ఆశయాలతో పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రానికి ప్రపంచ పటంలో ప్రత్యేక గుర్తింపు తీసుకురావడానికి అహర్నిశలు కృషి చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం ' తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2025 'ను ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోంది అన్నారు. దేశంలో అన్ని రంగాల్లో తెలంగాణను అగ్రస్థానంలో నిలపడమే తమ ప్రభుత్వ లక్ష్యమని, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా రాష్ట్ర ప్రగతికి ప్రత్యేక ప్రణాళికలు రచిస్తూ తెలంగాణ ప్రభుత్వం విప్లవాత్మక నిర్ణయాలతో ' తెలంగాణ రైజింగ్ 2047 ' లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు.

# ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో సోనియా గాంధీ కృషి అమోఘం: నాగశేషు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ( కాప్రా సర్కిల్ ) డిసెంబర్ 09 ( ప్రభాత ఉదయం ):- ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో ఏఐసిసి మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ చేసిన కృషి అమోఘమని కాంగ్రెస్ పార్టీ కాపుర డివిజన్ అధ్యక్షులు కొబ్బరినూరి నాగ శేషు అన్నారు. మంగళవారం కాంగ్రెస్ పార్టీ కాప్రాడివిజన్ అధ్యక్షులు కొబ్బనూరి నాగశేషు ఆధ్వర్యంలో కాప్రా తహసీల్దార్ కార్యాలయం ఎదురుగా కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకురాలు సోనియా గాంధీ జన్మదినవేడుక సందర్భంగా కేక్ కట్ చేసి అందరికీ పంచి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొబ్బనూరి నాగశేషు మాట్లాడుతూ జాతీయ కాంగ్రెస్ నాయకురాలు ఏఐసిసి మాజీ అధ్యక్షురాలు శ్రీమతి సోనియా గాంధీ కి శుభాకాంక్షలు తెలుపుతూ కాప్రాలో భారీగా జన్మదినోత్సవ వేడుక నిర్వహించామన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు సాహసోపేత నిర్ణయం తీసుకొని ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు చేశారాని అన్నారు. ఈ వేడుకకు హాజరైన



సోనియా గాంధీ జన్మదిన వేడుకల్లో భాగంగా కేకును కట్ చేసిన కాప్రా డివిజన్ అధ్యక్షుడు కొబ్బనూరి నాగశేషు.

కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు ధన్యవాదాలు తెలుపుతున్నామని చెప్పారు. అనంతరం మేడ్చల్ జిల్లా ఏఎంసి వైస్ ఛైర్మన్ విఠల్ నాయక్ మాట్లాడుతూ భారత జాతీయ కాంగ్రెస్ అధినేత్రి శ్రీమతి సోనియా గాంధీ కి జన్మదినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. సోనియాగాంధీ ప్రపంచ శక్తి వంతమైన నాయకురాలు అన్నారు. దేశంలో సుస్థిర పాలన, ప్రజా సంక్షేమం కోసం ప్రధాని పదవిని త్యాగం చేసిన గొప్ప నాయకురాలని కొనియాడారు. యూ పి ఏ అధ్యక్షురాలు గా దేశరాజకీయాలను తనదైన శైలిలో ప్రత్యేకతను చాటుకుంటున్నారన్నారని చెప్పారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుతో పార్టీకి నష్టం కలుగుతుందని తెలిసినా తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆకాంక్షను అమ్మలా అర్థం చేసుకొని ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుకు సహకరించారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమం లో మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ యస్సి సెల్ అధ్యక్షులు పత్తి కుమార్, జిల్లా ఏఎంసి మాజీ డైరెక్టర్ కొబ్బనూరి నాగరాజు , సీనియర్ కాంగ్రెస్ నాయకులు పడమటి మల్లారెడ్డి, ఓర్ల శ్రీధర్ రెడ్డి, నరేందర్ గౌడ్, రాకేష్ యాదవ్, తోటకూర శ్రీకాంత్, కే రాజు, రిజ్వాన్ ఖాన్, సయ్యద్ మూర్తుజా, సంతోష్ చారి, నాగరాజు యాదవ్, జగదీశ్, షాబుద్దీన్, డివిజన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ ప్రశాంత్ గౌడ్, యూత్ కాంగ్రెస్ నాయకులు ఇమ్రాన్, ఆరిఫ్ తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో ప్రపంచ దేశాలతో పోటీపడే విధంగాఅభివృద్ధి: మంత్రి పొన్నం ప్రభాకర్

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 9(ప్రభాత ఉదయం) తెలంగాణ రాష్ట్రం ప్రపంచ దేశాల తొ పోటీ పడే విదంగా అభివృద్ధి చేస్తున్నమని బీసీ సంక్షేమ శాఖ , రవాణ శాఖ మంత్రి పొన్న పొన్నం ప్రభాకర అన్నారు. ఆదివారం భారత్ ఫ్యూచర్ సిటీ లో గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్లను మంత్రి పొన్నం ప్రభాకర్ పరిశిలించారు. ఈ సందర్భ%శీ%గ డిజిటల్ టెన్నెల్, సెషన్ హాల్, లను పరిశీలించిన మంత్రి, ఎక్కడ ఎలాంటి ఇబ్బంది కలగకుండా అన్ని ఏర్పాట్లు త్వరగా పూర్తి చేయాలని అధికారులకు మంత్రి సూచన చేసారు. అనంతరం అక్కడే కనువిందు చేస్తున్న ఆర్టీసీ లో మొదటి తరం ఆర్టీసీ బస్సు అయినటువంటి అల్బేన్ నుండి ఎలక్ట్రిక్ బస్సు వరకు ఆర్టీసీ అభివృద్ధి అని ప్రదర్శనగా ఉంచిన ఆర్టీసీ బస్సులను మంత్రి ఆసక్తిగా తిలకించారు.గ్లోబల్ సమ్మిట్ ద్వారా హైదరాబాద్ బ్రాండ్ పెరుగుతుందని, ప్రపంచ దేశాలు హైదరాబాద్ వైపు చూస్తున్నాయన్న మంత్రి పొన్నం ప్రభాకర్ తేలిపారు.మంత్రి వెంట ఆర్ అండ్ బి స్పెషల్ చీఫ్ సెక్రెటరీ వికాస్ రాజ్, రావణ శాఖ అధికారులు పాల్గొన్నారు

## తెలంగాణ ఇచ్చిన ఘనత సోనియా గాంధీదే: సదాలక్ష్మి

రాజేంద్రనగర్, డిసెంబర్ 9(ప్రభాత ఉదయం) ఆరు దశాబ్దాల తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన ఘనత సోనియా గాంధీ కే దక్కిందని తెలంగాణ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ సదా లక్ష్మీ అన్నారు. ఏఐసీసీ మాజీ అధ్యక్షురాలు సోనియాగాంధీ జన్మదినం సందర్భంగా రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని ఆరం ఘర్ చౌరస్తాలో చలి కి వణికి పోతున్న పేదలకు దుప్పట్లను సదాలక్ష్మి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సదా లక్ష్మీ మాట్లాడుతూ... తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన సోనియా గాంధీ నేతృత్వంలో సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్రంలో పేద ప్రజల సంక్షేమం కోసం నిరంతరం పనిచేస్తూ ముందుకు వెళ్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో రాము సింగ్, వినోద్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.





ఆరాంఘర్ చౌరస్తాలో రోడ్డు పక్కన పడుకుని ఉన్న వారికి దుప్పట్లు పంపిణీ చేస్తున్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ సదాలక్ష్మి



## స్వరాష్ట్రంలో జిల్లా ప్రజల ఆకాంక్షలు

### నెరవేరాలి:కలెక్టర్ నారాయణరెడ్డి

### కలెక్టరేట్ లో తెలంగాణ తల్లి అవతరణ ఉత్సవం

### తెలంగాణ తల్లి విగ్రహం ఆవిష్కరణ

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 9(ప్రభాత ఉదయం)తెలంగాణ తల్లి అవతరణ ఉత్సవాలు మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ (కలెక్టరేట్) ఆవరణలో నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టరేట్ లో నూతనంగా నెలకొల్పిన తెలంగాణ తల్లి విగ్రహాన్ని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి ఆవిష్కరించారు.వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు పాల్గొని జయజయహే తెలంగాణ గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... స్వరాష్ట్రంలో జిల్లా ప్రజల ఆకాంక్షలు నెరవేరాలని కలెక్టర్ అన్నారు. మలి విడత తెలంగాణ ఉద్యమంలో వివిధ వర్గాల ప్రజల తో పాటు ప్రభుత్వ ఉద్యోగులు కూడా మమేకమయ్యారని గుర్తు చేశారు. ప్రభుత్వానికి ప్రజలకు వారిదిగా ఉంటూ అధికారులు తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఫలాలను ప్రజలకు అందేలా చూడాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల కూడా అమలులో ఉన్నందున ఎన్నికల నియమావళికి లోబడి కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. అనంతరం అమరవీరుల కుటుంబాలు నీల దినేష్ చంద్ర, %యా/శీ% నీల రమేశ్, ఏన్నెల్ల శేఖర్ రెడ్డి, కాకి కుమార్ %యా/శీ% నరసింహ మరియు సాంస్కృతి కళాకారులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీనివాస్ జిల్లా రెవెన్యూ అధికారి సంగీత జడ్పీ సీఈఓ కృష్ణారెడ్డి జిల్లా విద్యాశాఖ అధికారి సుసిందరావు, డిపిఓ సురేష్ మోహన్, కలెక్టరేట్ రెవెన్యూ, ఇతర శాఖల అధికారులు, ఉద్యోగులు, పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించిన జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ



తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణలో అధికారులతో జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ

## జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ

గద్వాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 9(ప్రభాత ఉదయం) తెలంగాణ ప్రభుత్వ ఆదేశాల మేరకు మంగళవారం తెలంగాణ తల్లి విగ్రహం ఆవిష్కరణ దినోత్సవం సందర్భంగా గద్వాల కలెక్టర్ కార్యాలయంలోని ఆవరణలో 10 అడుగుల ఎత్తు కలిగిన తెలంగాణ తల్లి విగ్రహాన్ని జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ ఆవిష్కరించారు. రాష్ట్ర సచివాలయంలో గతేడాది ఏర్పాటుచేసిన తెలంగాణ తల్లి విగ్రహం నమూనాలో ప్రభుత్వం అన్ని జిల్లాల కలెక్టరేట్ కార్యాలయాల్లో విగ్రహాలను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది జయ జయహే తెలంగాణ గీతాన్ని సామూహికంగా ఆలపించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు, ఆర్ అండ్ బి ఈఈ ప్రగతి, పరిపాలన అధికారి భూపాల్ రెడ్డి, ఇతర జిల్లా అధికారులు, కలెక్టరేట్ లోని వివిధ విభాగాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



రాజు వస్తాద్ సన్మానిస్తున్న మాల సంఘం ప్రతినిధులు

## రాజు వస్తాద్‌ను సన్మానించిన దళిత సంఘం ప్రతినిధులు

రాజేంద్రనగర్, డిసెంబర్ 9(ప్రభాత ఉదయం) జాతీయ షెడ్యూల్డ్ కులాల హక్కుల పరిరక్షణ సంస్థ జాతీయ అధ్యక్షులు రాజు ఉస్తాద్ జన్మదిన సందర్భంగా ఆయన స్వగృహంలో దళిత సంఘం నాయకులు శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.శుభాకాంక్షలు తెలిపిన వారిలో జాతీయ విద్యా విభాగం జాతీయ అధ్యక్షులు దళిత రత్న పచ్చా శ్రీనివాస్, జాతీయ ప్రధాన కార్యదర్శి దళిత రత్న డా వేము వందనం, రంగా రెడ్డి జిల్లా అధ్యక్షులు దళిత రత్న దాసరి రమేష్ తదితరులు ఉన్నారు.



### లూసెంట్ పరిశ్రమలో

## స్వల్ప అగ్ని ప్రమాదం

పటాన్ చెరు, డిసెంబర్ 9 (ప్రభాత ఉదయం): గడ్డపోతారం మున్సిపల్ పరిధిలోని పారిశ్రామికవాడలో ఉన్న లూసెంట్ పరిశ్రమలో స్వల్ప అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది..స్థానికులు, కార్మికులు తెలిపిన వివరాల ప్రకారం మంగళవారం మధ్యాహ్నం మూడు గంటల సమయంలో పరిశ్రమ లోని ఎం ఈ ప్లాంటు లో ఒక్క సారిగా మంటలు వ్యాపించాయి.వెంటనే అప్రమత్తమైన పరిశ్రమ సిబ్బంది స్థానిక హెటిరో పరిశ్రమ అగ్నిమాపక శకటం సాయంతో మంటలను ఫైర్ సిబ్బంది అదుపు చేసారు.

## సైబరాబాద్‌లో 9మంది సీఐలు బదిలీ

శేరిలింగంపల్లి : డిశంబర్ 9, (ప్రభాత ఉదయం) సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో పనిచేస్తున్న 9 మంది ఇన్స్ ఫెక్టర్లను బదిలీ చేస్తూ పోలీస్ కమిషనర్ అవినాష్ మహంతి ఉత్తర్వులు జారీ చేశారు. ఇందులో కొంతమంది సిఐల పని తీరుపై విమర్శలు ఆరోపణలు వచ్చిన వారికి స్థానచలనం కలుగగా రాజకీయ నాయకుల ఆశీస్సులు అధికారుల అండదండలు ఉన్నవారికి మంచి పోస్టింగ్ లభించినట్లు ప్రచారం జరుగుతుంది. గచ్చిబౌలి ఇన్స్పెక్టర్ గా పని చేస్తున్న హబీబుల్లాఖాన్ ని విఆర్ కు పంపించగా ఆర్జిఐ ఎయిర్ పోర్టు సిఐగా పనిచేస్తున్న బాలరాజుని గచ్చిబౌలి బదిలీ చేశారు. మాదాపూర్ సిసిఎస్ సీఐ పనిచేస్తున్న సంజీవులుని ఆర్జీఐ ఎయిర్ పోర్టు సీఐగా మాదాపూర్ ట్రాఫిక్ సిఐగా పనిచేస్తున్న బి. సత్యనారాయణని మైలర్ దేవరపల్లి ఇన్స్పెక్టర్గా బదిలీ చేశారు. మైలర్ దేవులపల్లి సీఐ పీ. నరేందర్ ని సైబరాబాద్ ఈ ఓ డబ్ల్యు వింగ్ కి పంపించారు. కూకట్ పల్లి ట్రాఫిక్ సిఐగా పనిచేస్తున్న ఎం. ముత్తు యాదవ్ ని రాజేంద్రనగర్ సిఐగా నియమించారు. అల్వాల్ డిఐగా పనిచేస్తున్న జీ. తిమ్మప్పని కూకట్ పల్లి ట్రాఫిక్ సిఐగా నియమించారు. మాదాపూర్ జోన్ ఒ అండ్ ఒగా పనిచేస్తున్న కే. వీరబాబుని ఆల్వాల్ డిఐగా పంపించ్చారు. శంషాబాద్ ఎస్బి సిఐగా పనిచేస్తున్న బి. నాగేంద్రబాబు ని మాదాపూర్ ట్రాఫిక్ సిఐగా బదిలీ చేస్తూ కమిషనర్ అవినాష్ మహంతి ఆదేశాలు ఇచ్చారు. ఇందులో రాజేంద్రనగర్ రాజేంద్రనగర్ సీగా పనిచేస్తున్న కాస్త్రో రెడ్డికి స్థానాచలం కలిగిన ఎక్కడ పోస్టింగ్ ఇచ్చారో ఆర్డర్ లో పొందుపరచకపోవడం కొంత ఆశ్చర్యానికి గురి చేసింది. దీంతోపాటు గచ్చిబౌలి సిఐ హబీబుల్లాఖాన్ని టర్మ్ కంప్లీట్ కాకుండా బదిలీ చేయడంతో చర్చనీయాంశంగా మారింది. మంత్రి గారి భూ వివాదాన్ని సరిగా డీల్ చేయలేదని ఆగ్రహించిన అధికార గణం ఆయనని బదిలీ చేసినట్లు కమిషనరేట్ లో పుకార్లు సికార్లు చేస్తున్నాయ్.

## క్రైస్తవులకు ప్రభుత్వం ద్వారా అందజేసే ప్రోత్సహాకాల కోసం దరఖాస్తు చేసుకోవాలి

బుద్వేల్, డిసెంబరు 9 (ప్రభాత ఉదయం) క్రిస్మస్ పండుగ సందర్భంగా రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలో ఉన్న క్రైస్తవులకు ప్రభుత్వం అందజేసే సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని రాజేంద్రనగర్ పాస్టర్స్ ఫెలోషిప్ ప్రధాన కార్యదర్శి రెవరెండ్ ఈ మనోహరం ఓ ప్రకటనలో తెలిపారు. నియోజకవర్గం లోని 75 చర్చీలకు రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాశ్ గౌడ్ సహకారంతో చర్చీల అలంకరణలకు రూ.30వేల చొప్పున అందజేయనున్నారన్నారు. అర్హులైన సంఘ కాపరులు తమ చర్చిలకు సంబందించిన రిజిస్ట్రేషన్ పత్రాల జిరాక్స్, చర్చికి చెందిన ఇద్దరి పేరున ఉన్న జాయింట్ అకౌంట్ పాస్ పుస్తకం జిరాక్స్, చర్చి ఫోటో, లెటర్ హెడ్, ఆధార్ కార్డు జిరాక్స్ కాఫీలను అందజేయాల్సి ఉంటుందన్నారు. వీటిని ఎమ్మెల్యే టి.ప్రకాశ్ గౌడ్ కార్యాలయంలో నేరుగా గాని, రాజేంద్రనగర్ పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు రెవరెండ్ కె సుందర్ పాల్ ద్వారా గాని అందజేయవచ్చన్నారు. ఈ నెల 12 లోపు చర్చిల అలంకరణ కోసం ప్రభుత్వం ఇచ్చే ప్రోత్సహాకాల కోసం దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందన్నారు. వాటిని రంగారెడ్డి జిల్లా మైనారిటీ డెవలప్మెంట్ ఆఫీసర్ కార్యాలయానికి పంపించి ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ చేతుల మీదుగా చెక్కులను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని అర్హులైన పాస్టర్లు సద్వినియోగం చేసుకోవాలన్నారు.



రెవరెండ్ ఈ మనోహరం



## భానూర్ గ్రామాభివృద్ధికి తోకల శాంతయ్య నాయకత్వమే అవసరం: కాట శ్రీనివాస్ గౌడ్

పటాన్ చెరు, డిసెంబర్ 9 (ప్రభాత ఉదయం): గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రచారంలో భాగంగా, భానూర్ గ్రామ సర్పంచ్ అభ్యర్థి తోకల శాంతయ్యకు మద్దతుగా పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కాట శ్రీనివాస్ గౌడ్ మంగళవారం ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు. గ్రామ ప్రజలతో సమావేశమైన ఆయన భానూర్ అభివృద్ధి, సంక్షేమం, పారదర్శక పాలన కోసం శాంతయ్య అర్హత కలిగిన నాయకుడని గుర్తుచేశారు.గ్రామ ప్రగతికి తోడ్పడే నాయకుడిని ఎన్నుకోవాలని, తమ అమూల్యమైన ఓటును ఉంగరం గుర్తుపై వేసి తోకల శాంతయ్య ని అధిక మెజారిటీతో గెలిపించాలని కాట శ్రీనివాస్ గౌడ్ గ్రామస్థులను అభ్యర్థించారు.

ప్రభాత ఉదయం తెలుగు దినపత్రిక

# రాజేంద్రనగర్ సర్కిల్‌లో ఏడుకు పెరిగిన డివిజన్‌లు

## హైదర్ గూడ, కాటేదాన్ పేర్ల తో కొత్త డివిజన్ లు

## అదనంగా శంషాబాద్, కొత్వాల్ గూడ డివిజన్ లు



రాజేంద్రనగర్, డిసెంబరు 9 (ప్రభాత ఉదయం) : రాజేంద్రనగర్ సర్కిల్ లో ఉన్న ఐదు డివిజన్ లు 7 డివిజన్లుగా పెరిగాయి. గతంలో అత్తాపూర్, రాజేంద్రనగర్, మైలార్దేవుపల్లి, శాస్త్రీపురం, సులేమాన్ నగర్ డివిజన్లు ఉండేవి. నేడు అవి అత్తాపూర్ (112), హైదర్ గూడ (113), సులేమాన్ నగర్ (114), శాస్త్రీపురం (115), కాటేదాన్ (116), మైలార్ దేవుపల్లి (117), రాజేంద్రనగర్ (120) గా ఏర్పడ్డాయి.

అత్తాపూర్ డివిజన్ (112) :

అత్తాపూర్ మూసీ రివర్ 19-5-44/3 నుంచి అత్తాపూర్ బస్తీ వరకు, నందిముస్తయిగూడ, సిక్ చావుని, ఎం ఎం పహడీ, చింతల్మెట్ రోడ్డు వరకు విస్తరించి ఉంది. గురునానక్ దేవ్ జీ హాకీ గ్రౌండ్, హర్షమహల్ ఈద్గా, మీరాలం ట్రైనింగ్ సెంటర్ నుంచి పిల్లర్ నెంబర్ 202 వరకు ఉంటుంది

హైదర్ గూడ డివిజన్ (113) :

పిల్లర్ నెంబర్ 116 నుంచి 175 పీవీ నర్సింహ్మారావు ఎక్స్‌ప్రెస్ వరకు, అక్కడి నుంచి ఉప్పర్ పల్లి కోర్టు, ఉప్పర్పల్లి, జనప్రియ యుతోపియ సరి హద్దు 3-7-128 మీదుగా నలందనగర్, బాపుఘాట్ బ్రిడ్జి వరకు ఉంది.

సులేమాన్ నగర్ డివిజన్ (114) :

హసన్ నగర్ లోని ఎస్టీపీ నుంచి ఆరాంఘర్ చౌరస్తా వరకు, ఆరాంఘర్ చౌరస్తా నుంచి పిల్లర్ నెంబర్ 293 బార్డర్ వరకు, సులేమాన్ నగర్ పిల్లర్ నెంబర్ 202 నుంచి చింతల్మెట్ ప్రాంతం, మిరాలం ట్రైనింగ్ సెంటర్ నుంచి ఆ పరిసర ప్రాంతాలు ఉంటాయి

శాస్త్రీపురం డివిజన్ (115) :

వట్టెపల్లి రోడ్డు నుంచి స్కాలర్ ద స్కూల్, గుంతల్ షా బాబా దర్గా రోడ్డు, రైల్వే ట్రాక్, అన్సారీ రోడ్డు, ఆరాంఘర్ బ్రిడ్జి బృందావన్ కాంప్లెక్స్ వరకు

కాటేదాన్ డివిజన్ (116)

మజీద్ ఏ గులాం నబీ షా సరి హద్దు నుంచి రైల్వే ట్రాక్ వరకు, 19-4-14/1/2/43/ఎ నుంచి బండ్లగూడ పోలీస్ స్టేషన్ వరకు. ఇన్నర్ రింగ్ రోడ్డు నుంచి పాత కర్నూల్ రోడ్డు వరకు, మౌల సర్వీస్ స్టేషన్ పరిసర ప్రాంతాలు. ఆరాంఘర్ జంక్షన్ వరకు.

మైలార్ దేవుపల్లి డివిజన్ (117)

రీగల్ కన్వెన్షన్ ఎదురు నుంచి ఇన్నర్ రింగ్ రోడ్డు నుంచి నూరీ నగర్ శ్మశానవాటిక మీదుగా లక్ష్మీగూడ బస్తీ, హుందా సాగర్ రోడ్డు, వాంబే కాలనీ, గగన్ పహాడ్ సరి హద్దు, బయోలజీకల్ ఇ లిమిటెడ్, బెంగుళూరు హై వే . పాత కర్నూల్ రోడు నుంచి దుర్గానగర్ వరకు

రాజేంద్రనగర్ డివిజన్ (120) :

పిల్లర్ నెంబర్ 175 నుంచి ఆరాంఘర్ చౌరస్తా వరకు గల ప్రాంతాలు. బెంగుళూరు హై వే గగన్ పహాడ్ బస్తీ సియార ఈవెంట్ వరకు. ప్రేమావతిపేట్, బుద్వేల్, కిష్టమ్మ గుట్ట, రివర్స్ కేఫ్ విల్లాస్, వెల్లి వ్యూవిల్లాస్, బవానీ కాలనీ, కీర్తి విల్లాస్, హైదర్‌రీడ విలేజ్ లోని మాపెల్ టవర్ 1, 2, కీర్తి రిచ్మండ్ విల్లాస్ నుంచి బాపుఘాట్ బ్రిడ్జి వరకు. తదితర ప్రాంతాలు

శంషాబాద్ మండలంలో...

శంషాబాద్ మండలంలోని సాతంరాయి. ఆర్టీఐఎ బౌండ్రి, చిన్న గొల్లపల్లి, బహదూర్గూడ, పెద్ద గొల్కొండ, సంఘీగూడ, శంకరాపురం, ఘాన్సీమియ గూడ, తొండుపల్లి, పలు ప్రాంతాలు కలిపి శంషాబాద్ డివిజన్ (118) గా ఏర్పడింది.

కొత్వాల్ గూడ డివిజన్ (119) :

జైయిన్ ప్రముఖ్ సమృద్ధి టవర్స్ సాతంరాయి. నేషనల్ హైవే 44, తొండపల్లి రెవెన్యూ విలేజ్, కిషన్ గూడ, ఊట్పల్లి, హిమాయత్సాగర్ బ్యాక్ వాటర్, కొత్వాలూడ విలేజ్, రాజేంద్రనగర్ టోల్ గేట్ వరకు ఉంది

# అనాధ శవానికి అంత్యక్రియలు నిర్వహించిన ఎండిఆర్ ఫౌండేషన్



పటాన్ చెరు, డిసెంబర్ 9 (ప్రభాత ఉదయం): అనాధ మృతదేహానికి అంత్యక్రియలు నిర్వహించి ఎండిఆర్ ఫౌండేషన్ మరోసారి ఆదర్శంగా నిలిచింది. బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని రోడ్డుపై నివసిస్తూ, బిక్షాటన ద్వారా జీవనం సాగిస్తున్న సుమారు 50 ఏళ్ల వృద్ధురాలు ఎల్లమ్మ (మహబూబ్‌నగర్ జిల్లా) రోడ్డుపై పడి ఉన్నట్లు స్థానికులు గమనించారు. వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. పోలీసుల విచారణలో ఎల్లమ్మ చనిపోయినట్లు నిర్ధారించారు. ఆమెకు సంబంధించి వారు ఎవరూ ముందుకు రాకపోవడంతో, పోలీసులకు ఎండిఆర్ ఫౌండేషన్‌కు సమాచారం అందజేశారు. అనాథల శవాలకు అంత్యక్రియలు నిర్వహిస్తూ సామాజిక సేవలో ముందుండే ఎండిఆర్ ఫౌండేషన్ మానవతా దృక్పథంతో ఎల్లమ్మను తమ కుటుంబ సభ్యురాలిగా భావించి, ఆమెకు గౌరవప్రదంగా అంత్యక్రియలను నిర్వహించారు.



# నల్లవల్లి రోడ్ షోలో పాల్గొన్న బిఆర్ఎస్ నాయకులు

పటాన్ చెరు, డిసెంబర్ 9 (ప్రభాత ఉదయం): మొదటి విడతలో ఎన్నికల్లో భాగంగా ప్రచారం చివరి రోజున నల్లవల్లి గ్రామపంచాయతీ పరిధిలో బిఆర్ ఎస్ శ్రేణులు రోడ్ షో నిర్వహించారు. ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి రాజబోయిన అనిత శ్రీనివాస్ కి మద్దతుగా జిన్నారం మాజీ జెడ్పీటీసీ కొలన్ బాల్ రెడ్డి, మరియు గుమ్మడిదల మండల పార్టీ అధ్యక్షులు కొత్తపల్లి ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో రోడ్ షో నిర్వహించి గడప గడపకూ ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గుమ్మడిదల నాయకులు కుమార్ యాదవ్,భాస్కర్ రెడ్డి, మాజీ సర్పంచ్ లు సురేందర్ గౌడ్,ఆకుల నవీన్, మాజీ ఎంపీటీసీ ఆకుల భార్గవ్, సమీర్,ఆకుల అశోక్, బొల్లారం మున్సిపల్ మాజీ కౌన్సిలర్ బీరప్ప యాదవ్,నల్లవల్లి గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కార్యకర్తలు మరియు వార్డు సభ్యులు అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

# అక్షరాల... అయిదువేలంటా

## గ్రామాలలో ప్రలోభాలు షురూ..

## గ్రామాల్లో ఏరులై పారుతున్న మద్యం

## ఒక్కో ఓటుకు రూ.వెయ్యి నుంచి అయిదు వేల వరకు పంచేందుకు ప్రణాళికలు

## వలస ఓటర్లకు వల


## ముందస్తుగా ఆన్లైన్ పేమెంట్ చేసినట్లు సమాచారం

## ఎక్కడ చూసినా సిట్టింగులే...

## ఒకరిని మించి ఒకరు ఖర్చు

## మంగళవారం సాయంత్రం నుంచి ముగిసిన మొదటి విడత ప్రచారం

## ఓటరు నాడి పట్టేందుకు అభ్యర్థుల చివరి ప్రయత్నం




గద్వాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్9(ప్రభాత ఉదయం)పంచాయతీ ఎన్నికల్లో భాగంగా జోగుళాంబ గద్వాల జిల్లాలో మొదటి విడతలో నిర్వహించ నున్న గద్వాల, ధరూర్, కేటిదొడ్డి, గట్టు మండలాలోని గ్రామ పంచాయతీలకు మంగళవారం సాయంత్రంతో ప్రచారం గడువు ముగిసింది. ఈనెల 11 వతేదీ గురువారం ఎన్నికలు జరగను న్నాయి. ఈ నేపథ్యంలో ఎన్నికలు ప్రశాంతంగా నిర్వ హించేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. అయితే పోటీలో ఉన్న అభ్యర్థులు చివరి అవకాశంగా ప్రలోభాలకు తెరలేపారు. నయానో భయానో ఎలాగైనా గెలిచితీరాలని డబ్బు మద్యంతో ఓటర్లను ఆకట్టుకునేందుకు సర్వం సిద్ధం చేశారు. మొదటివిడతలో గద్వాల, ధరూర్, కేటిదొడ్డి, గట్టు మండలంలో రిజర్వ్ స్థానాల్లో మాత్రం పోటీ మామూలు గానే సాగుతున్న జనరల్ స్థానాల్లో మాత్రం పోటీ అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికలను తలపిస్తుంది

**ఇంటింటికి కిలో కూర... క్వాటర్**

గ్రామ పంచా యతీలలో ప్రచారం మంగళవారం సాయంత్రంతో ముగిసింది. ఇక మిగిలింది పోలింగ్ మాత్రం. మంగళవారం సాయంత్రం నుంచి గురువారం ఉదయం వరకు పోటీలో ఉన్నఅభ్యర్థులు చివరి అస్త్రంగా ఓటర్లను ప్రలోభాలతో తమ వైపు ఓట్లు పడేలా ప్రలోభాల పర్వం ప్రారంభమైంది. ఇంటికి ఓ కిల్లో కూర, క్వాటర్ లతో పాటు ఉదయం టిఫిన్ లు పంపిణి చేస్తు తమకే ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను ప్రలోభాలాకు గురిచేస్తున్నారు. మంగళవారం సాయంత్రం నుంచి మద్యం విక్రయాలు నిలిపివేయడంతో ముందస్తుగా

**మద్యం కొనుగోలు చేసి**

గ్రామాల్లో డంపు చేసుకున్నట్లు సమాచారం. మంగళవారం మధ్యాహ్నం నుంచే పెద్ద మొత్తంలో మద్యం విక్రయాలు జరిగినట్లు వినికిడి. ఇది ఇలా ఉండగా. కొన్ని గ్రామ పంచాయతీలలో అభ్యర్థుల మధ్య బిగ్ ఫైట్ ఉండటంతో ఒక్కో ఓటుకు వెయ్యి రూపాయలను నుంచి అయిదు వేల రూపాయల వరకు పంచేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకున్నారు. అందుకు సంబందించి ఓటర్ల జాబితాను తయారు చేసుకుని గుట్టుచప్పుడు కాకుండా ఓటర్లకు చేరవేసేందుకు రంగం సిద్ధం చేశారు. దీంతో గ్రామాల్లో వాతావారణం ఒక్కసారి గా సైలెంటుగా మారిపోనుంది. ఏ దారిలో ఓటరుకు డబ్బులు చేరవేయాలని అభ్యర్థులు చూస్తుంటే డబ్బులు ఎవరు పంచుతున్నారు అంటూ కొన్ని గ్రామాల్లో ఓటర్లు ఇప్పటికే వాకబు ప్రారంభించారు.

**వలస ఓటర్లకు వల**

గ్రామాలను వదిలి జీవనోపాధికోసం పట్టణాలకు, ఇతర ప్రాంతాలలకు వలస వెళ్లిన ఓటర్లకు ముందునుంచే టచ్ లో ఉన్న అభ్యర్థులు వారిని గ్రామాలకు రప్పించి ఎలాగైనా ఓట్లు తమ ఖాతాలో వేసికునేందుకు అభ్యర్థులు ప్రయత్నాలు ముమ్మరం చేశారు. ముందస్తుగా ఓటర్లు గ్రామాలకు వచ్చేందుకు వాహన సదుపాయాలు కల్పిస్తున్న అభ్య ర్థులు ప్రత్యేకంగా వచ్చి తమకు ఓటు వేసి నందుకు వారికి ముందస్తుగా ఫోన్ పే ఇతరత్ర ఆన్ లైన్ ద్వారా ముందు గానే నగదును వారికి ముట్ట జెప్పే ఏర్పాట్లు ఇప్పటికే పూర్తి చేసుకున్నారు.

**పల్లెల్లో ఏరులై పారుతున్న మద్యం**

పంచా యతీ ఎన్నికల ప్రచార పర్వం ముగియడంతో ఓటర్లు, సానుభూతిపరులను సిట్టింగులతో ఆకట్టుకునే యత్నంలో ఉన్నారు. ఇప్పటికే చేరావలసిన ఓటర్లకు మద్యం పంపిణి చేయడం జరిగింది. ఏ వార్డు ఓటర్లను ఆ వార్డులో ప్రత్యేక సిట్టింగులు ఏర్పాటు చేసేందుకు తాగినంత మద్యం అందించేందుకు ఏర్పాట్లు చేశారు. ఇప్పటికే ఎన్నికల ప్రక్రియ మొదలైన నాటి నుంచి పల్లెల్లో మద్యం ఏరులై పారుతుంది. ఈ రెండు రోజులు మద్యం ఎక్కువగా సర ఫరా కానుంది. ఈ వాతావరణం రెం డురో జుల పాటు అభ్యర్థులకు తప్పేలా లేదు. ముం దుగా ఖర్చు పెట్టేందుకే ఆలోచించిన అభ్యర్థులు ఎన్ని కల సమయం దగ్గరపడటంతో ఈ ఒక్క అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అభ్యర్థులు ఒక్కరిని మించి మరొకరు ఖర్చు చేస్తూ డబ్బు మద్యం విచ్చలవి డిగా పంచేస్తున్నారు. దీంతో గ్రామల్లో జనరల్ ఎలక్షన్ వాతావరణం నెలకొంది.



# కెసిఆర్ స్వరాష్ట్రం కోసం చేపట్టిన దీక్షతో ఢిల్లీ మెడల్ వంచన రోజు

## కార్పొరేటర్ శాంతి శ్రీనివాసరెడ్డి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ( అల్వాల్ సర్కిల్ ) డిసెంబర్ 09 ( ప్రభాత ఉదయం ):- స్వరాష్ట్రం కోసం కెసిఆర్ చేపట్టిన దీక్ష ఢిల్లీ నాయకుల మేడలు వంచిన రోజుని అల్వాల్ కార్పొరేటర్ చింతల శాంతి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం అల్వాల్ డివిజన్ కార్పొరేటర్ చింతల శాంతి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో అల్వాల్ సర్కిల్ లోని తెలంగాణ తల్లి విగ్రహానికి పూల మాలలు వేసి విజయ్ దివస్ ను ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ సారథి కెసిఆర్ స్వరాష్ట్రం కోసం 11 రోజులు అమరణ దీక్ష చేపట్టి ఢిల్లీ నాయకుల మెడలు వంచిన రోజు అన్నారు. అమరణ దీక్షతో నాటి కేంద్ర ప్రభుత్వం దిగి వచ్చి తెలంగాణను ప్రకటించిన రోజైన డిసెంబర్ 9న విజయ్ దివస్ గా నిర్వహించాలని బిఆర్ఎస్ పార్టీ నిర్ణయించిందని చెప్పారు. పార్టీ ఆదేశానుసారం అల్వాల్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి అల్వాల్ బి ఆర్ ఎస్ నాయకులు మీ సేవలో గల తెలంగాణ విగ్రహానికి పూలమాలలు వేసి సంబరాలు చేసుకున్నామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు డోలి రమేష్, వి ఎన్ రాజు, శోభన్ బాబు, యాదగిరి గౌడ్, చంద్రశేఖర్, ప్రశాంత్ రెడ్డి పవన్ కుమార్, రాజేందర్, అరుణ్ ,లక్ష్మణ్ యాదవ్, లింగారెడ్డి, సాజిద్ ,ఆరిఫ్ , మహేష్ , జామ మహేందర్ సరిత, రమేష్, వీణ ,హరిత అధికారులు పాల్గొన్నారు.



అల్వాల్ సిండికేట్ సేవా సహకార సంఘం సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న పలువురు నాయకులు...

# రైతుల సమస్యలపై ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తాం:

## తోట గోపాల్ రెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ( అల్వాల్ సర్కిల్ ) డిసెంబర్ 09 ( ప్రభాత ఉదయం ):- మంగళవారం అల్వాల్ అల్వాల్ సిండికేట్ రైతుల సేవ సహకార సంఘం సర్వ సభ సమావేశం హకింపేటలో గల రైతుల సమావేశం మందిరంలో అధ్యక్షులు తోట గోపాల్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ఎజెండా విషయాలపై చర్చించారు. రైతుల సమస్యలు, ప్రగతి సంక్షేమ పథకాలపై క్షుణ్ణంగా చర్చించుకున్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ బాలరాజు ,డైరెక్టర్స్ యాదగిరి , శ్రీనివాసరెడ్డి, రాజిరెడ్డి, మురళీకృష్ణ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రమేష్ రత్నమాల శారద, బాలమని , మేనేజర్ ప్రేమ్ నాథ్ బ్యాంకు సిబ్బంది తో పాటు రైతులు పాల్గొన్నారు.

# బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అన్నపురెడ్డి భీమ అర్జున్ రెడ్డి సగృహంలో ఘనంగా శ్రీ అయ్యప్ప స్వామి మహా పడిపూజ



శ్రీ అయ్యప్ప స్వామి మహా పడిపూజలో పాల్గొన్న అయ్యప్ప స్వాములు, స్థానిక నాయకులు



శ్రీ అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమంలో భీమ అర్జున్ రెడ్డి కుటుంబ సభ్యులు



శ్రీ అయ్యప్ప స్వామి మహా పడిపూజ నిర్వహిస్తున్న గురుస్వామి

## అయ్యప్ప స్వాములకు బిక్ష ఏర్పాటు చేసిన బీమా అర్జున్ రెడ్డి

బండ్లగూడ, డిసెంబర్ 9 (ప్రభాత ఉదయం) గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బండ్లగూడ సర్కిల్ బండ్లగూడ లో గల రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యుడు కిస్మత్పూర్ మాజీ సర్పంచ్ అన్నపురెడ్డి భీమార్జున్ రెడ్డి నివాసంలో మంగళవారం అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమం లో స్థానిక ప్రాంతాలకు చెందిన అయ్యప్ప స్వామి మాలదారులతోపాటు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన అయ్యప్ప స్వామి భజన కార్యక్రమం విశేషంగా ఆకట్టుకుంది. వివిధ రకాల పూలతో అందంగా అలంకరించిన మండపంపై అయ్యప్ప స్వామితో పాటు కుమారస్వామి,గణేష్ ప్రతిమలు చూడముచ్చటగా కనిపించాయి. అయ్యప్ప స్వామి మహా పడిపూజ అనంతరం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: MEKALA DAMODAR REDDY. "RNI. Title- Code: TELTEL12231**. Cell:9391089608